WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, సెప్టెంబర్ 14, 2024 | సంపుటి - 20 | సంచిక 363 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లు ప్రారంభం

**తెలుగు ప్రజలకు ప్రధాని చవితి కానుక | కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, నినాదం:**

తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ ` హైదరాబాద్, దుర్గ్ ` విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

▸▸తరువాయి 2లో..

## ట్రాఫిక్ వలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లు

**నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి అధికారులకు సిఎం రేవంత్ సూచన**

**హైదరాబాద్,సెప్టెంబర్13(నినాదం):**

హైదరాబాద్ సిటీలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న క్రమంలో క్రమబద్దీకరణకు చర్యలు తీసుకుంటున్నా ఫలితం ఇవ్వడం లేదు. ఉదయం, సాయంత్రం సమయాల్లో కాలనీల్లోనూ ట్రాఫిక్ జాం అవుతుంది. వాహనాల సంఖ్య కూడా భారీగా పెరుగుతున్నది. ఈ క్రమంలోనే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించేందుకు.. వాహనాలు సాఫీగా సాగేందుకు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేస్తున్నది. హైదరాబాద్ సిటీలో ఫుత్ పాత్ ల అభివృద్ధి, క్లీనింగ్, పరిశుభ్రత, ట్రాఫిక్ అంశాలపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయటంలో.. ట్రాన్స్ జెండర్లను వాలంటీర్లుగా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సూచించారు. హోంగార్డ్స్ తరహాలో వారికి ఉపాధి అవకాశాలను కల్పించే అంశంపై పరిశీలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ట్రాఫిక్ వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ఆసక్తిగా ఉన్న ట్రాన్స్ జెండర్ల వివరాలు సేకరించాలని.. వారి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి. ఆర్ అండ్ బీ టెండర్లు పొంది పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దన్నారు సీఎం. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారాయన. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15రోజుల్లోగా అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తప్పుడు రిపోర్ట్ లు ఇస్తే అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.



## నిబంధనలు లేకుండా తక్షణ సాయం

- వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించినట్లు వెల్లడి
- తెలంగాణ వరదనష్టంపై కేంద్ర బృందంతో చర్చలు
- ఇటీవలి వరద నష్టంపై శాశ్వత పరిష్కారానికి వినతి
- సచివాలయంలో కేంద్ర బృందంతో సిఎం చర్చలు

**హైదరాబాద్, నినాదం:**


తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాపై సచివాలయంలో కేంద్ర బృందంతో ఆయన సమావేశమయ్యారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధుల విడుదలకు విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తెలంగాణలో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన దృష్ట్యా ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు.

## పదవి చుట్టూ పంచాయితీ

**కాపాడుకునేందుకు గాంధీ ప్రయాస**

**నిర్ణయాన్ని సమర్థించుకునే ప్రయత్నంలో ప్రభుత్వం**

**ముఖ్యమంత్రే లక్ష్యంగా బిఆర్ఎస్**




**రంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్13(నినాదం):**

ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ పదవి చుట్టూ రాష్ట్ర రాజకీయం తిరుగుతుంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు, హైకోర్టు తీర్పు నేపథ్యంలో చెలరేగిన ఈ పంచాయతీ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలను అలుముకుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపద్దుల చైర్మన్ నియామకాన్ని సమర్థించుకునేందుకు అన్ని రకాల శక్తి యుక్తుల్నీ ప్రదర్శిస్తుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి లక్ష్యంగా ఎదురు దాడికి దిగుతుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజాప్రద్దుల కమిటీ చైర్మేన్ గా నియమితులైన గాంధీ మాత్రం తన పదవిని కాపాడుకోవడం కోసం ప్రయాస పడుతున్నారు. అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ ఇప్పుడు మాట మార్చి ఈ వివాదానికి కారణమయ్యారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ ఘటనల పరంపరగా అతనిపై బిఆర్ఎస్ సస్పెన్షన్ వేటు వేస్తుందేమోనని, అలా జరిగితేనే తన పదవి కాపాడుకోవడం సాధ్యమవుతుందని వ్యూహరచనలో భాగంగా గాంధీ ఉన్నారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. గురువారం నాటి ఘటన పూర్వ రంగంలో ఎవరు ఏ విధమైన వ్యాఖ్యానాలు చేసినప్పటికీ అది అరెకపూడి గాంధీ ప్రజాప్రద్దుల కమిటీ చైర్మన్ పదవి ఎంతవరకు వస్తుందనేదే కేంద్ర బిందువు.

## శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తి లేదు

**ప్రభుత్వాన్ని అస్థిర పరచే కుట్రలో బిఆర్ఎస్**

**శాంతిభద్రతలపై కఠినంగా ఉండాల్సిందే**

**డిజిపికి సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**




**హైదరాబాద్, నినాదం:**

ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో

▸▸తరువాయి 2లో..

## ఎట్టకేలకు కేజ్రీవాల్‌కు ఊరట

**మద్యం కేసులో సుప్రీం బెయిల్ మంజూరు**

**సిఎంగా విధుల నిర్వహణపై షరతులు విధింపు**



**న్యూఢిల్లీ, నినాదం:**

ఎట్టకేలకు సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ దక్కింది. సుప్రీం బెయిల్ మంజూరు చేసింది. మద్యం విధానానికి సంబంధించిన అవకతవకల వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహార్ జైలు నుంచి బయటకు రానున్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. 2లో..

## పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు

**ఖలిస్తాన్ మద్దతుదారుల కూపీ లాగేందుకు చర్యలు**

**చండీఘడ్,సెప్టెంబరు13(నినాదం):**

పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఏ) శుక్రవారం దాడులు నిర్వహించింది. పంజాబ్‌లోని మోగా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్, జలంధర్‌లో ఈ దాడులు జరిగాయి. కెనడాలోని ఒట్టావాలోని భారత హైకమిషన్‌పై ఖలిస్తాన్ మద్దతుదారులు దాడికి సంబంధించి ఈ దాడి జరిగింది. ఈ వ్యవహారంపై గతేడాది జూన్‌లో ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. ఈ కేసులో పంజాబ్‌లోని ఖండూర్ సాహిబ్‌కు చెందిన స్వతంత్ర ఎంపీ అమృత్ పాల్ సింగ్ బావ అమర్ జోత్ సింగ్ నిందితుడు. మార్చి 2023లో కెనడాలోని ఒట్టావాలోని భారత హైకమిషన్ వద్ద ఖలిస్తాన్ మద్దతుదారులు భారత వ్యతిరేక నినాదాలు చేయడం, కమిషన్ గోడపై ఖలిస్థాన్ జెండాలు వేయడం, హ్యాండ్ గ్రనేడ్‌లు విసిరి నిరసన తెలిపారని ఎన్ఐఏ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. 2లో..




## 25వేలమంది పోలీసులతో నిమజ్జన బందోబస్తు

**హైదరాబాద్,సెప్టెంబర్13(నినాదం):**

ఈ నెల 17న వేల సంఖ్యలో వినాయక విగ్రహాల నిమజ్జనం అవుతాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడిరచారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీసులు శుక్రవారం కీలక నిబంధనలు ప్రకటించారు. నిమజ్జనం రోజున పాటించాల్సిన ముందస్తు నియమాలను వెల్లడించారు.

- **ముగింపు దశకు చేరుకున్న గణేష్ ఉత్సవాలు**
- **17న నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు**
- **1.30 గంటలకల్లా ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం**
- **అధికారులతో సమీక్షించిన సిపి సివి ఆనంద్**

02

నగరంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఖైరతాబాద్ మహాగణపతిని మధ్యాహ్నం 1.30 గంటల్లోపు నిమజ్జనం చేసేలా నిర్వాహకులతో చర్చించామని.. దానికి వాళ్లు అంగీకరించారని తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని రకాల విగ్రహాలు కలిపి సుమారు లక్ష వరకు ఉండొచ్చన్నారు. 17న వేల సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనం కానున్నాయన్నారు. తిలకించేందుకు పెద్ద ఎత్తున నగరవాసులు హుస్సేన్‌సాగర్ పరిసరాలకు వస్తారని చెప్పారు.

## రీల్స్ మోజులో ప్రాణం కోల్పోయిన కుటుంబం

**రైలుపట్టాలపై రీల్స్ చేస్తూ.. ప్రమాదంలో మృతి**

**లక్నో, నినాదం:**

సోషల్ మీడియాలో వైరల్ అయ్యే ప్రయత్నాలు చేస్తూ చాలా మంది తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా రీల్స్ చేస్తూ ఓ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. రైలు పట్టాలపై రీల్స్ వేసేందుకు ప్రయత్నించి ప్రమాద వశాత్తు జరిగిన ప్రమాదంలో ఆ కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. భార్యాభర్తలతో పాటు వారి మూడేళ్ల కొడుకు కూడా చనిపోయాడు. పోలీసులు, బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లా లహర్‌పూర్‌కు చెందిన మహ్మద్ అహ్మద్ (26), నజీన్(24) భార్యాభర్తలు. వీరికి అబ్దుల్లా అనే మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. 2లో..

## క్లిష్టంగా మారిన బోట్ల తొలగింపు

**కొలిక్కి వచ్చినట్లే వచ్చి మొదటికొస్తున్న ప్రక్రియ**



వివరాలు 2లో..

## స్కూళ్లకు వరుస సెలవులు

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. శనివారం నుంచి స్కూళ్లకు వరుసగా సెలవులను ప్రకటించింది. కొన్ని రాష్ట్రాల్లో 4 రోజులు సెలవు ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో 5 రోజులు ఉన్నాయి. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. సెప్టెంబర్ నెల 14వ తేదీ రెండో శనివారం కావడం వల్ల స్కూళ్లకు సెలవు. ఇక 15వ తేదీ ఆదివారం కావడం వల్ల వరుసగా 2 రోజులు సెలవులు. అలాగే.. 16న మిలాద్ ఉన్ నబీ కాబట్టి.. ఆ రోజు సెలవు ఉంటుందనీ, 17న వినాయక నిమజ్జనోత్సవం కారణంగా ఆ రోజు కూడా సెలవు ఉండటం వల్ల వరుసగా 4 రోజులు సెలవులు వస్తాయని విద్యార్థులు భావించారు. అయితే.. తెలంగాణ ప్రభుత్వం ఒక సెలవును రద్దు చేసింది. ఈనెల 14, 15 వ తేదీల్లో సెలవులు అలాగే ఉన్నాయి. కానీ, 16న మిలాద్ ఉన్ నబీ పండుగ తేదీ మారింది. ఈ పండుగను 16న కాకుండా 17న జరుపుకోనున్నారు. దాంతో ప్రభుత్వం కూడా 16వ తేదీన సెలవును రద్దు చేసి.. 17వ తేదీన ఇస్తున్నట్లు ప్రకటించింది. విషయం ఏంటంటే నెలవంక 16న కనిపించినట్లయితే అదే రోజు సెలవు ఉండనుంది. దీంతో వరుసగా 4 రోజులు సెలవులు ఉండనున్నాయి.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**బస్సు, రెండు లారీలు ఢీ, ఘటనలో 8మంది మృతి**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**




**చిత్తూరు, నినాదం:**

చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బంగారుపాళ్యం మండలం మొగలి కనుమరహదారిలో బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో ఎనిమిది మంది ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును పలమనేరు వైపు నుంచి ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన చేసుకుంది. 2లో..

మొదటిపేజీ తరువాయి

## 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు జెండా

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ది చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్`అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఎట్టకేలకు కేజ్రీవాల్‌కు ఊరట

రూ.10లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్ మంజూరుచేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ అరెస్టుపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే.. వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైందే అయినప్పటికీ.. చేసిన సమయం మాత్రం సరిగా లేదు. ఈడీ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ అరెస్టు చేయడం సమంజసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతీ వ్యక్తికి 'బెయిల్ అనేది నిబంధన.. జైలు మినహాయింపు'గా ఉండాలి అని మరోసారి వెల్లడిరచింది. సీబీఐ పంజరంలో చిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యానించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు దిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటి రోజే దిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. దీంతో ఈడీ కేసులో ఊరట లభించినప్పటికీ.. ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విడుదలయ్యారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

కనుమ రహదారిలో మితిమీరిన వేగంతో వస్తున్న లారీ అదుపు తప్పి పక్క రోడ్డులో ఎదురుగా వస్తున్న బస్సు పైకి దూసుకెళ్లింది. ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ తో పాటు ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. మరో 30 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మొగలి కనుమదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం.. సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్ఐఎ దాడులు

గతేడాది ఒట్టావాలోని హైకమిషన్‌పై దాడి తర్వాత భారత్, కెనడా మధ్య సంబంధాల్లో చీలిక ఏర్పడిరది. ఈ విషయం ఎంతగా పెరిగిందంటే, భద్రతను పేర్కొంటూ కెనడాలోని 41మంది దౌత్యవేత్తలను భారత్ వెనక్కి పిలిపించింది,దీనికి ప్రతిస్పందన గా కెనడా కూడా తన దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. కొంతకాలం తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి వచ్చాయి. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత్‌పై నిందలు వేయాలని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రయత్నించడంతో ఈ నిరసనలు చెలరేగాయి. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని గురుద్వారా వెలుపల నిజ్జర్‌ను కాల్చి చంపడం గమనార్హం. కెనడా, బ్రిటన్, యుఎస్ రాయబార కార్యాలయాలతో సహా వివిధ ప్రదేశాలలో నిరసనలు జరిగాయి. ఖలిస్థాన్ అనుకూల నిజ్జర్‌ను భారతదేశం చంపిందని ఆరోపించింది.

## నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధుల

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు..జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

## శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తి లేదు

మొదటిపేజీ తరువాయి



ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొద లైన ప ్రటి నుంచి పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీలు పదేపదే చెప్పాయి. అయితే, కేసీఆర్ లక్కీ నెంబర్ మా దగ్గర ఉన్నందున ప్రభుత్వానికేమీ ఢోకా లేదు. ఉప ఎన్నికలొస్తాయని బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడేందుకు యత్నిస్తోంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు. మేం నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం.' అని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీకి సూచించారు.

## 25వేలమంది పోలీసులతో నిమజ్జన బందోబస్తు

దీన్ని దృష్టిలో ఉంచుకుని బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని సీపీ వివరించారు. ఇకపోతే గణేష్ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇప్పటికే అనేక వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఈనెల 17న ఖైరతాబాద్ మహాగణపతితో పాటు పెద్ద సంఖ్యలో వినాయాక విగ్రహాలు నిమజ్జనాలు జరుగనున్నాయి. ఇందుకోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... గణేష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గణేష్ నిమజ్జనం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలలోపు పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ఏడాది అదనంగా 10 శాతం వినాయక విగ్రహాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అన్నిరకాల విగ్రహాలు కలిపి దాదాపు లక్ష వరకు ఉండొచ్చన్నారు. నాలుగు రోజులుగా హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ఊరేగింపు సమయంలో బాణాసంచా ఉపయోగించకూడదు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.


## రీల్స్ మోజులో ప్రాణం కోల్పోయిన కుటుంబం

లఖింపూర్ ఖిరి జిల్లాలోని హర్‌గావ్ సమీపంలోని క్యోతి అనే గ్రామంలో జరిగిన శుభ కార్యక్రమానికి అహ్మద్ తన భార్య , కొడుకుతో కలిసి హాజరయ్యారు. బుధవారం ఉదయం ముగ్గురు సమీపంలోని రైలు పట్టాలపైకి వచ్చారు. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేయడం వారికి అలవాటు. ఇంటి సమీపంలోని రైల్వే బ్రిడ్జి వద్దకు ముగ్గురు బైక్‌పై వచ్చారు. ఆ తర్వాత అహ్మద్, నజ్నీన్, అబ్దుల్లా ట్రాక్స్‌పైకి వచ్చి రీల్స్ చేశారు. రీళ్ల లోకంలో మునిగితేలుతున్న వారు తమ వెనుకే రైలు వస్తున్నట్లు గమనించలేదు. రీల్స్ చేస్తున్న వారిలో ముగ్గురిని లక్నో నుంచి మైలాన్ వెళ్తున్న ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. వేగంతో రైలు ఢీకొనడంతో ముగ్గురు రైలు పట్టాలపైనే మృతి చెందారు. వారి శరీరాలు ఛిద్రమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను పరిశీలించారు. పక్కనే సెల్ ఫోన్ కనిపించింది. ఫోటోలు, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలు తీస్తుండగా ప్రమాదం జరిగినట్లు నిర్ధారించారు.

## క్లిష్టంగా మారిన బోట్ల తొలగింపు

విజయవాడ : విజయవాడలో భారీ వర్షాలు, వరదలకు ప్రకాశం బ్యారేజ్ వద్దకు కొట్టుకువచ్చిన 4 బోట్ల తొలగింపు ప్రక్రియ అధికారులకు సవాలుగా మారింది. గత నాలుగురోజులుగా నిపుణుల సహాయంతో బోట్లను తొలగించాలని చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి వచ్చినట్టే వచ్చి మళ్లీ మొదటికి వస్తుండడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. డైవింగ్ టీమ్ తో బోట్లను రెండు ముక్కలు చేసి బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.40 టన్నుల బరువు గల మిగతా బోట్లతో లంకెల వల్ల బోట్లు ముందుకు కదలడం లేదు. మరో భారీ బోటు సాయంతో చిక్కుకున్న బోటును గేటు నుంచి 10 అడుగులు కదిలాక బోల్తాపడి ఇసుకలో చిక్కుకు పోయింది. క్రేన్లు, లిఫ్టులతో బోటును పైకి లేపేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు.

# పదవి చుట్టూ పంచాయితీ



మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గాంధీ మాట మార్చడం, మరో పక్కన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రెచ్చిపోవడం హైదరాబాదులో ఉద్రిక్తతలను పెంచి పోషించాయి. వీటి కారణంగానే గురువారం ఘటనలు చోటుచేసుకున్నాయి. కౌశిక్ రెడ్డి ఇంటి పై జరిగిన దాడికి ప్రతిగా శుక్రవారం బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు నివాసం నుండి గాంధీ ఇంటి వరకు ర్యాలీ నిర్వహించడానికి బిఆర్ఎస్ పిలుపునిచ్చింది. అప్రమత్తమైన పోలీసులు అర్ధరాత్రి నుండే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేశారు. మరో పక్కన ఆరెకపూడి గాంధీ ఇంటి వద్ద గురువారం సాయంత్రం నుండి భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బాలానగర్ డిసిపి సురేష్ ఇక్కడి బందోబస్తుతో పాటు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. శంబిపూర్ రాజు, కౌశిక్ రెడ్డిలు శంబిపూర్ నుంచి గాంధీ నివాసానికి బయలుదేరగా పోలీసులు వారిని గృహనిర్బంధం చేసి అక్కడ 144 సెక్షన్ అమలు చేశారు. అంతకుముందు 20 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు. మరో పక్కన ఆరెకపూడి గాంధీ నివాసం వద్దకు కొంతమంది బిఆర్ఎస్ కార్యకర్తలు రావడంతో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కోకాపేట్ లోని హరీష్ రావు ఇంటి వద్దకు అతన్ని కలిసేందుకు వచ్చిన ఆ పార్టీ మహిళా నాయకులు మాలోతు కవిత శ్వేతా లక్ష్మారెడ్డి లను లోపలికి అనుమతించకపోవడంతో వారు అక్కడే ధర్నాకు దిగారు. పోలీసులు వారిని కూడా అరెస్టు చేశారు. గురువారం సాయంత్రం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వద్ద జరిగిన తోపులాటలో గాయపడిన హరీష్ రావును పోలీసులే ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తిరిగి ఆయన ఇంటికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా శంభీపూర్ లో కౌశిక్ రెడ్డి, కూకట్ పల్లిలో ఆరెకపూడి గాంధీ, కోకాపేట్ లో హరీష్ రావులు మీడియాతో మాట్లాడారు. గురువారం ఘటన నేపథ్యంలో హైదరాబాదులో నెలకొన్న హై టెన్షన్ పై స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. దీంతో డిజిపి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. శాంతి భద్రతలకు విగాతము కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించిన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను గృహనిర్బంధం చేసి, గాంధీ నివాసానికి దానం నాగేందర్ ను అనుమతించడంతో పోలీసు శాఖ విమర్శలకు గురైంది.

**కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకో : గాంధీ**

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలన్నారు. ఆయన నోటిని అదుపులో పెట్టుకోకపోవడం వల్లనే ఇదంతా జరిగిందన్నారు. ఇంటికి రమ్మని ఆహ్వానించిన ఆయన తమ కార్యకర్తల పైన దాడి చేయించారని విమర్శించారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడంతో పాటు రౌడీయిజం చేసే కౌశిక్ రెడ్డికి హరీష్ రావు మద్దతు ఇవ్వడం సరైనది కాదని విమర్శించారు. గతంలో అధికారులపై హరీష్ రావు ఎలా మాట్లాడారో గుర్తుంచుకొని ఇతరులకు చెప్పాలని సూచించారు. తప్పు చేసే వారిని ప్రోత్సహించకుండా అభివృద్ధి కోసం ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. లేకుంటే ప్రతిపక్ష స్థానానికి పంపిన ప్రజలు తర్వాత పూర్తిగా లేకుండా చేస్తారని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి పార్టీని సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. కేసీఆర్ అంటే తనకు ఎప్పటికీ గౌరవమైన గాంధీ రాజకీయాలు ఎవరికీ శాశ్వతం కావని ప్రజల కోసం ఎల్లప్పుడూ మంచి పనులు చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు.

**రేవంత్ రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తుంది : హరీష్ రావు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఎమర్జెన్సీ ని తలపిస్తుందని మాజీమంత్రి హరీష్ రావు విమర్శించారు. రేవంత్ ఎజెండా అకారమే కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి జరిగిందని, దీనికి ముఖ్య మంత్రి మూల కారణం అన్నారు. ఖమ్మంలో ఎమ్మెల్యేలపై జరిగిన దాడిలో, కౌశిక్ రెడ్డి పై దాడిలో ఎవరిని అరెస్టు చేయలేదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే రెచ్చగొట్టినట్లు మాట్లాడితే కిందివారు మాట్లాడటం లో ఆశ్చర్యం ఏముందన్నారు. పార్టీ ఫిరాయింపులు, హైకోర్టు తీర్పు, ప్రజాపద్దుల కమిటీ నియామకం రాజ్యాంగాన్ని ఉల్లంఘించి జరిగినవేనని, వీటి నుండి ప్రజల దృష్టిని మరల చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్ర చేశారని విమర్శించారు. సీఎం వ్యవహారం కారణంగానే నగరంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు గుడ్డిగా నమ్మకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించి న్యాయాన్ని కాపాడాలని హరీష్ రావు డిజిపి కి సూచించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇంతనిర్బంధాన్ని చూడలేమని, గాంధీని కూడా ఇలాగే అరెస్టు చేయించి ఉంటే కౌశిక్ రెడ్డి పై దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. ఈ వ్యవహారానికి ముఖ్యమంత్రే కుట్రదారుడని, ప్రేరణ, ప్రోత్సాహం ఆయనదే అన్నారు.

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే కండువా ఎందుకు కప్పుకోవు : కౌశిక్ రెడ్డి**

బిఆర్ఎస్ ఎమ్మెల్యే వైతే ఆ పార్టీ కండువా ఎందుకు కప్పుకొవని కౌశిక్ రెడ్డి గాంధీని ప్రశ్నించారు. అతను కాంగ్రెస్ లో చేరి మాట మార్చినందుకే తాను కండువా కప్పుతానని వ్యాఖ్యానించానని ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. ప్రాంతీయతత్వంతో తాను మాట్లాడిన మాటలు కేవలం గాంధీని ఉద్దేశించినవేనని, దీనిని రాజకీయం చేస్తూ కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. తనపై జరిగిన దాడి వల్ల ముఖ్యమంత్రి స్థాయి తగ్గించుకున్నారని ఇప్పటినుండి రేవంత్ రెడ్డి తనకు మాత్రమే పోటీ అన్నారు. తన అంతు చూస్తానన్నారు రేవంత్ రెడ్డి తనను చంపేసిన తెలంగాణ ప్రజల కోసం ప్రాణాలర్పిస్తానని తెలిపారు. ఇప్పటినుండి కాంగ్రెస్ ప్రభుత్వం పై తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.


FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE:
AT: MALKAJGIRI
IA No. of 2024
In
IA. No 395 of 2023
In
OS.NO: 218 OF 2019

BETWEEN:
Union Bank of India (Erstwhile Andhra Bank), Malkajgiri Branch .......Plaintiff
AND
Bala Chennaiah & other
To, Bala Chennaiah, R/o:- 10-4/2, Prem Vijaya Nagar Colony,
Malkajgiri-500017, Hyderabad, Telangana ..........Defendant

Whereas the **above mentioned plaintiff** has instituted as suit against you for **Recovery of money.** you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **19th Day of September 2024 at 10-30** O' clocks, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence.
Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.
**GIVEN under my hand seal of this court this 14th day of August 2024**
JUDGE

**NOTICE: 1**) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE:
AT: MALKAJGIRI
IA No. of 2024
In
IA, No 395 of 2023
In
OS.NO: 218 OF 2019

BETWEEN:
Union Bank of India (Erstwhile Andhra Bank), Malkajgiri Branch, ...... Plaintiff
AND
Ravinuthala Nageswar Rao S/o. R.Subbaiah
To, Ravinuthala Nageswar Rao, R/o:- Railway Quarters No.748/ I ,
North Lalaguda, Secunderabad, Pincode-500017, Telangana. .........Defendant

Whereas the **above mentioned plaintiff** has instituted as suit against you for **Recovery of money.** you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **19th Day of September 2024 at 10-30** O' clocks, In the forenoon to answer the claim, and further you are hereby directed to tile Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence.
Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.
**GIVEN under my hand seal of this court this 14th day of August 2024**
JUDGE

**NOTICE:** 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

LIC HFL
LIC HOUSING FINANCE LTD
With you, for your dream home
**ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నెం. 201, 2వ అంతస్తు, క్రిష్ సఫైర్ బిల్డింగ్, ఇమేజ్ హాస్పిటల్ దగ్గర, హైటెక్‌సిటీ మెయిన్ రోడ్, మాదాపూర్, హైదరాబాద్-500081.

**స్వాధీనతా ప్రకటన**
(రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా వారి పేరుకు ఎదురుగా తెలియజేయబడిన మొత్తమును తదుపరి వడ్డీ/వ్యయములు వగైరాలతో తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

**1) రుణగ్రహీత/లు పేరు: 1. శ్రీ విజయ్ మారుతీ పూరడి (దరఖాస్తుదారు), ఖాతా నెం. 712600001455, డిమాండ్ నోటీసు తేది: 15.09.2023. డిమాండ్ నోటీసు పత్రికా ప్రచురణ తేది: 23.10.2023, లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 10.09.2024. రావలసిన రుణ బకాయి మొత్తం: 15.09.2023 నాటికి రూ. 8,56,462.17 (రూపాయలు ఎనిమిది లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల అరవై రెండు మరియు పైసలు పదిహేడు మాత్రమే) + తేది: 14.08.2023** నుండి వర్తించు భవిష్య వడ్డీతో పాటు, అనుషంగిక ఛార్జీలు, ఖర్చులు వర్తించును.
**స్థిరాస్తి వివరణ: శ్రీ పూరడి విజయ మారుతీ** పేరున ఉండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2334/1996, తేది: 08.04.1996 ప్రకారం కరీంనగర్ జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా కరీంనగర్, కరీంనగర్ రెవెన్యూ మం॥, వావిలాలపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 1308లో 163.86 చ॥గ॥లు లేదా 137 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన స్థలములో గల ఇం.నెం. 3-7-353 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఎన్. శంకరయ్యకు చెందిన ఇం.నెం. 3-7-353, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** 17.6' వెడల్పు రోడ్డు, **పడమర:** 36' వెడల్పు రోడ్డు.

పైన తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున ఈ క్రింది సంతకముదారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు పైన తెలిపిన ఆస్తులను పైన తెలిపిన తేదీలలో స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా పైన తెలిపిన ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఇక వేళ జరిపినట్లయితే ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తములు మరియు లెక్కించిన తదుపరి వడ్డీ మరియు వ్యయాల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

తేది: 11.09.2024 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ | ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
జహానుమ బ్రాంచ్, రీజినల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్
ఫోన్: 040-23208655/8332940061
ईमेल / ఇ-మెయిల్: rohyd3rec@canarabank.com

**SARFAESI చట్టము 2002లోని సెక్షన్ 13(8) క్రింద రుణము విడిపించుకొనుటకు నోటీసు**

దిగువ వారికి: రుణగ్రహీత(లు): జావీద్ షరీఫ్, తండ్రి: ఖాజా షరీఫ్, 19-3-262/4/ఎ/2/1, జహానుమ, హైదరాబాద్-500053.
హామీదారు(లు): మహమ్మద్ యూసుఫ్ ఖాన్, తండ్రి: యావర్ మహమ్మద్ ఖాన్, 8-15-120/20/1, మహమ్మదీయ కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి, హైదరాబాద్-500053.
సర్/మేడమ్,
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద రుణము విడిపించుకొనుటకు కొరకు ప్రకటన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల కొరకు హైదరాబాద్‌లోని గౌరవనీయ హై కోర్టు ఆఫ్ జ్యూడికేచర్ నిర్దేశించిన విధి విధానాలకు అనుగుణంగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణకు ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
కెనరా బ్యాంక్, జహానుమ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ తేది: 08.05.2024 ప్రకారం రూ. 10,23,107.43 (రూపాయలు పది లక్షల ఇరవై మూడు వేల నూట ఏడు మరియు పైసలు నలభై మూడు మాత్రమే) దానిపై 08.05.2024 నుండి పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వగైరాలతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కాని సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 13.08.2024 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు నినాదం (తెలుగు) మరియు ది ఇండియన్స్ మెయిల్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 17.08.2024న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం రూ. 9,82,143.50 (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై రెండు వేల నూట నలభై మూడు మరియు పైసలు యాభై మాత్రమే) + తేది: 30.08.2024 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసిదింగా కోరుతూ, ఇదియే అఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవలసిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా
బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా
సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా
డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కులు నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించేగలరు.
తేది: 30.08.2024, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
జహానుమ బ్రాంచ్, రీజినల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్
ఫోన్: 040-23208655/8332940061
ईमेल /ఇ-మెయిల్: rohyd3rec@canarabank.com


**SARFAESI చట్టము 2002లోని సెక్షన్ 13(8) క్రింద రుణము విడిపించుకొనుటకు నోటీసు**

దిగువ వారికి: రుణగ్రహీత(లు): సయ్యద్ అమీనుద్దీన్, తండ్రి: సయ్యద్ హమీద్, ఇం.నెం. 20-7-399/బి, ఎండి షుకూర్ కి కమాన్ లోపల, ఫతే దర్వాజ, హైదరాబాద్-500065. హామీదారు(లు): 1. శ్రీమతి ఉరూజ్ ఉన్నీసా, భర్త: సయ్య అమీనుద్దీన్, ఇం.నెం. 20-7-399/బి, ఎండి షుకూర్ కి కమాన్ లోపల, ఫతే దర్వాజ, హైదరాబాద్-500065. 3. శ్రీమతి రఫియ సుల్తానా, ఇం.నెం. 19-2-11/34/62/ఎ, కాల ఫత్తర్, హైదరాబాద్-500065.
సర్/మేడమ్,
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద రుణము విడిపించుకొనుటకు కొరకు ప్రకటన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల కొరకు హైదరాబాద్‌లోని గౌరవనీయ హై కోర్టు ఆఫ్ జ్యూడికేచర్ నిర్దేశించిన విధి విధానాలకు అనుగుణంగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణకు ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
కెనరా బ్యాంక్, జహానుమ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జార్ చేసిన డిమాండ్ నోటీస్ తేది: 16.08.2023 ప్రకారం రూ. 9,61,365/- (రూపాయలు తొమ్మిది లక్షల అరవై ఒక్క వేల మూడు వందల అరవై ఐదు మాత్రమే) దానిపై 16.08.2023 నుండి పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వగైరాలతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కాని సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 16.08.2024 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు నినాదం (తెలుగు) మరియు ది ఇండియన్స్ మెయిల్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 21.08.2024న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం రూ. 10,04,088.67 (రూపాయలు పది లక్షల నాలుగు వేల ఎనభై ఎనిమిది మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) + తేది: 30.08.2024 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే అఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవలసిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా
బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా
సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా
డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కులు నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించేగలరు.
తేది: 30.08.2024, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## సంపాదకీయం

# జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభ ముగిసినట్లేనా ?

జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతల పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. తాజాగా సీతారాం ఏచూరి మరణం కూడా అలాంటిదే. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్ర సూరీడు కూడా అస్తమించాడు. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. తాజాగా సీతారాం ఏచూరి కూడా కన్నుమూయడం తెలుగువారికి ఇక చోటు లేదన్నట్లుగా తయారయ్యింది. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుంటే కెసిఆర్ అద్భుతంగా రాణించేవారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం. కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బతీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ద రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అదిలేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురదజల్లింది. ఆ మరకు దాచడం చాలా కష్టం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఆవపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్రమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేక పోలేదు. అయితే ఆయన పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఇకపోతే సీతారం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ద రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా రాణించడం ఆషామాషీ వ్యవహారం కాదు. సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం, ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమున్నంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసి కెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్దాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ద ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు.ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించే వారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు' అని బదులిచ్చారు. పార్లమెంటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన ప్రక్రియ అని చెప్పారు. భారత్`అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టిన సీతారం ఏచూరి సిపిఎం పార్టీకి జనరల్ సెక్రటరీగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణీయం. ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వకారణం.



# రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల

**అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషా వేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. సాహితీ వేత్త. బహు భాషా కోవిదులు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలితరం కాంగ్రెస్ నాయకులు. ఆయనే హైదరాబాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్టమొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పనిచేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు.**

### సెప్టెంబర్ 14... బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి

రామకృష్ణరావు 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్దండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు.

బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు.1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీరార్ ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రికల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు.

బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశారు.

1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసారు.

హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖులు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమం లోను, క్విట్ ఇండియా ఉద్యమం లోను పాల్గొని కారాగార వాసం అనుభవించారు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్యమంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్దత కల్పించారు.

1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగినపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రిగా పేరుగాంచారు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమలతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరి కన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించారు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు.

క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించారు.

ఆయన అనేక భాషలలో నిష్ణాతులు. అవన్నీ ఆయన సొంతంగా, ఆసక్తితో నేర్చుకున్నవే. అర్థరాత్రి వరకు ఫైళ్లలో నిమగ్నమై, తర్వాత బూర్గుల సంస్కృతంలో మునిగి తేలేవారు. బూర్గుల బహు భాషావేత్త, సాహితీవేత్త. తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది.

మహారాష్ట్రలో చదివే రోజుల్లోనే ఆంగ్లంలో కవితలు, సానెట్లు, వ్యాసాలు రాసి కాలేజీ సంచికలో ప్రచురించారు. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్కృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి.

పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండితరాయల లహరీ పంచకమును, శంకరాచార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణ శతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారదస్తుతి, గౌరీస్తుతి, వాణీస్తుతి, లక్ష్మీస్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం–మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చయింది. పండిత రాజ పంచామృతం, కృష్ణశతకం, వేంకటేశ్వర సుప్రభాతం, నర్మద్.గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వాఙ్మయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించడమే కాకుండా, అనువాద రచనలు కూడా చేశారు. వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీ లోక ప్రసిద్ధులైనారు.

# కోట్లాది ప్రజల హృదయ స్పందన హిందీ బాష

**(సెప్టెంబరు 14- హిందీ బాష దినోత్సవం సంధర్బంగా)**

భారత దేశంలో అధిక సంఖ్యలో మాట్లాడే బాష హిందీ.అనేక రాష్ట్రాల్లో హిందీ బాష లోనే మాట్లాడుతారు.పలకడానికి సులభంగా,అందరికీ అర్థం అయ్యే బాష హిందీ.అక్షర జ్ఞానము లేని వారు కూడ అనర్గళంగా మాట్లాడే భాష హిందీ.పాటశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు హిందీ నేర్పుతారు.పాఠ్య పుస్తకాలు వున్నాయి.ప్రైవేటు పాటశాల లో ఒకటవ తరగతి నుండి హిందీ నేర్పుతూ వున్నారు.హిందీ భాషా దినోత్సవం ను ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14 న జరుపుకుంటారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్పూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబరు 14 రోజున హిందీ భాషా దినోత్సవమును జరుపుకుంటారు.దేవనాగరి లిపిలో వ్రాయబడిన హిందీ భాషను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రెండు అధికారిక భాషలలో ఒకటిగా భారత రాజ్యాంగ సభచే జరుపుకుంటారు. ఈ మేరకు హిందీకి అనుకూలంగా బీహార్ రాజేంద్ర సింహాతో పాటు హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త్, సేథ్ గోవింద్ దాస్ లు ర్యాలీలు చేసారు. అందుకని, 1949 సెప్టెంబరు 14 న బీహార్ రాజేంద్ర సింహా 50 వ పుట్టినరోజున, హిందీని అధికారిక భాషగా స్వీకరించిన తరువాత వారి ప్రయత్నాలు ఫలించాయి. ఈ నిర్ణయం 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం, దేవనాగరి లిపిలో వ్రాసిన హిందీని అధికారిక భాషగా స్వీకరించారు. మొత్తం మీద, భారతదేశంలో 22 షెడ్యూల్డ్ భాషలు ఉన్నాయి, వాటిలో రెండు అధికారికంగా యూనియన్ స్థాయిలో ఉపయోగించబడతాయి: హిందీ, ఇంగ్లీష్. ఆధునిక హిందీని నేడు 350 మిలియన్లకు పైగా ప్రజలు మొదటి భాషగా మాట్లాడుతున్నారు. మనదేశంలో కోట్లాది ప్రజల హృదయ స్పందన వినిపించే భాష హిందీ. హిందీ జాతీయ భాషగా, రాజభాషగా, అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందింది. 200 విశ్వవిద్యాలయాల్లో హిందీకి సంబంధించి అధ్యయనం, పరిశోధనలు జరుగుతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి.బంగ్లాదేశ్, నేపాల్, మారిషస్, ఫిజీ, జపాన్, గయానా, సురినామ్, ట్రినిడాడ్, హాలెండ్, హాంకాంగ్, థాయిలాండ్, సింగపూర్, జాంబియా, హుడాంగా, కెనడా, హోలాండ్, స్విట్జర్లాండ్, హంగేరి, రష్యా, చైనా, ఖతర్, అమెరికా మొదలగు దేశాల్లో హిందీ గుర్తింపు పొందింది.నేడు అన్ని సామాజిక వర్గాల్లో హిందీ ప్రాముఖ్యత పెరుగు తోంది. ఇందులో విశేషంగా భారతీయ సినిమా రంగం పాత్ర కనిపిస్తుంది. నేడు అమెరికాలో, కెనడా,స్విర్జర్లండ్ మొదలైన దేశాలలో హిందీ తరగతులు నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ఎంతో మంది హిందీ నేర్చుకుంటున్నారు. హిందీని శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన శబ్దకోశాలచే సన్నద్ధం చేస్తూ మరోవైపు ప్రసార, ప్రచార రంగాలకు కూడా విస్తరింపజేస్తున్నారు. సాంకేతిక విజ్ఞానంలో వచ్చిన మార్పులతో ప్రతి ఇంట్లో ప్రతి గ్రామంలో శ్రవ్య, దృశ్య సాధనాల ద్వారా హిందీ ప్రచారంలోనూ ప్రగతిలోనూ విశేషమైన ప్రగతి కనిపిస్తుంది.వార్తలు ప్రసారం చెసే ఛానళ్ళుఎక్కువగ హిందీలో వున్నాయి.సీరియల్,సినిమాలు కూడ ప్రసారం అవుతూ వున్నాయి.హిందీ ఒక సమృద్ధమైన, సంపన్నమైన భాష. దీనికి వ్యాకరణం. లిపి, శబ్ద సంపద ఉంది. జనాభా దృష్ట్యా చూస్తే హిందీ మాట్లాడే వారి సంఖ్య ఇంగ్లీష్, చైనీస్ తర్వాత మూడో స్థానంలో ఉంది. ప్రసార మాధ్యమంలో కూడా హిందీ తన సుస్థిరమైన స్థానాన్ని సాధించింది. ఇంటర్నెట్, కంప్యూటర్ నిపుణులు దేవనాగరి లిపిని అత్యధికంగా సమర్థించి స్వీకరించారు. ఒక లక్షా 95 వేల హిందీ శబ్దాలు ఇంటర్నెట్‌లో నిక్షిప్తం చేశారు. కంప్యూటర్, మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సినిమా, అన్ని చానల్స్ హిందీలో ప్రసారం చేస్తున్నారు.




తెలుగు, కన్నడ, మలయాళం, తమిళం , ఒరియా, , అస్సామీ, గుజరాతీ, పంజాబీ, మరాఠీ, మణిపురి ఇలా భాష ఏదైనా అందరికీ అర్థమయ్యేది హిందీ. హిందీ.. ఇది కేవలం భాష కాదు. కోట్లాది మంది మాట్లాడే బాష.హిందీ లో మాట్లాడుతాం,హిందీ బాష ని గౌరవించుధాం. హిందీ భాష గొప్పతనాన్ని చాటుదాం.

కామిడి సతీష్ రెడ్డి,
జయశంకర్ భూపాలపల్లి
9848445134. తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు..

# టిఆర్ఎస్ అసంతృప్తులపై బిజెపి నజర్

## మెల్లగా ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు

హైదరాబాద్ : పలు జిల్లాల్లో గులాబీదళం బిఆర్ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. నిప్పు లేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికి తోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈటెల రాజేందర్ ఈ విషయంలో గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కొందరు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. జోగు రామన్న.. చురుకుగా ఉండడం లేదు. ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న పరిణామాలపై పార్టీ వర్గాలు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాయి. ఇటీవల బాల్క సుమన్ ముఖ్య అనుచరుడు పార్టీని వీడారు. అలాగే ఢల్లీలో మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ ఎస్. వేణుగోపాలా చారి కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. ఏలేటి మహేశ్వర రెడ్డి ఇలాంటి వారిని దగ్గరుకు తీస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. పదవులు లేకుండా, ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. గులాబీ కోటలో ముళ్లు గుచ్చకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది.ఈ నేపథ్యంలోనే పలువురు టీఆర్ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతోపాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం. పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది.

## వినాయక మండపాలు సందర్శించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి శుక్రవానం సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినేత, రావుల శేషగిరి యువసేన నేతలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

**- ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంత సంబంధం ఎంతో ఉంది విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత అధ్యక్షతన స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి సమక్షంలో జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి నందనం దివాకర్, గాజులరామారం డివిజన్ సభ్యత్వ కార్యక్రమం ఇన్చార్జీలు జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు కట్ట కుమార్‌లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఈ సభ్యత్వ నమోదు శాతాన్ని భారీగా పెంచి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పదాధికారులు, మోర్చా నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### సీతారాం ఏచూరి మృతి
## వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

**- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి, దేశానికి తీరని లోటు అని సిపిఎం నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా షాపూర్ నగర్ సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడారు. దేశ ప్రజలను సంఘటితం చేస్తూ ఉపాధి హామీ చట్టం తెచ్చి కార్మిక వర్గాలల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తిగా ఏచూరిని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఈ దేవదానం, ఆర్ స్వాతి, కె. శ్రీనివాస్, టీవీఎస్ రమణ, జి. వెంకన్న, సైదులు, మైసయ్య, మల్లారెడ్డి, శ్రీశైలం, బాషా, కరుణాకర్, యాదవ రెడ్డి, పార్టీ సానుభూతిపరులు పార్టీ కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

### సీతారాం ఏచూరి మృతి
## కార్మికులోకానికి తీరని లోటు

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల సెప్టెంబర్ 13( నినాదం న్యూస్)ః**
భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, వారి మరణం కార్మిక లోకానికి లౌకిక వాదానికి, ప్రజాస్వామానికి తీరని లోటు అని సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లాచేవెళ్ళ నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు మొయినా బాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు యోధుని విప్లవ జోహార్లను అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ మొయినాబాద్ మండల గౌరవాధ్యక్షులు మోహన్ రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, శేఖర్‌లు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఉన్నత కుటుంబంలో పుట్టి పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. తన ప్రసంగంతో పార్లమెంటులో పేదల సమస్య లను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లారని వాటిని పరిష్కారం కోసం ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేవారని అన్నారు. ఆయన ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కూడా అవార్డు పొందారని అలాంటి వ్యక్తి మరణం పేద ప్రజలకు బడుగు బలహీనవర్గాలకు భారతదేశ రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు. విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నుంచి అంచలంచలుగా సిపిఎం ప్రధాన కార్యదర్శి గా ఎదిగిన గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరణం కమ్యూనిస్టు అభిమానులు సామాజికవేత్తలు మేధావులు జీర్ణించు కోలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు గోపాల్ శేఖర్, కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శులు చాంద్ పాషా, పెద్ద సంఖ్యలో ట్రాన్స్పోర్ట్ కార్మికులు పాల్గొన్నారు.



### ఆయిల్ ఫామ్ సాగులో
# మెదక్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలి

- **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**
ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ పట్టణంలో గల నస్కెట్ ఏరియాలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ ఫామ్ తోటలకు అనుకూలంగా ఉందని ఆయిల్ ఫామ్ పరిశోధనా సంస్థ పెదవేరి మండలం ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధ్రువీకరణ జరిగిందని తెలిపారు. 2024-25 సంవత్సరానికి మెదక్ జిల్లాలో (2) వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగుకు ప్రణాళికలు చేసుకోవడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1176 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఇప్పటివరకు 25 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలు పెట్టడం జరిగిందని అన్నారు. 2023 -24 సంవత్సరం మెదక్ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరఫరా చేయుటకు, దిగుబడిని కొనుగోలు చేసి నూనె ఉత్పత్తి చేయుటకు ఈ జిల్లాలో ఫ్యాక్టరీ నిర్మించుటకు లివింగ్ ఫుడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 25 ద్వారా జారీ చేయడం జరిగిందన్నారు. వింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు మొక్కలు ఉత్పత్తి చేయుటకు చెల్మెడ గ్రామం నిజాంపేట మండలంలో 43 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2023- 24 సంవత్సరంలో 74 మంది రైతులు 336 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చెప్పడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం ద్వారా 336 ఎకరాలకు సంబంధించి 13 లక్షల రూపాయల సబ్సిడీని రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు. ఒక రైతు గరిష్టంగా 12. 50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై 90 % రాయితీ సదుపాయం కల్పించబడునని చెప్పారు.

ఒక ఎకరానికి ఆయిల్ ఫామ్ మొక్కలకు 9,650 మొదటి సంవత్సరం సబ్సిడీ ఇవ్వడంతో పాటు, అంతర్ పంటల సాగు కొరకు మొదటి ,రెండవ, మూడవ, నాలుగవ సంవత్సరాలకు గాను 26,450-00 సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం తర్వాత నిరంతర దిగుబడి వస్తు 10 నుంచి 12 టన్నులు దిగుబడి సాధించవచ్చునన్నారు. ప్రస్తుతము ఒక టన్ను ఆయిల్ ఫామ్ గెల 14,500 ఈ లెక్కన సంవత్సరానికి (01) లక్ష 74 వేల ఆదాయం వచ్చునని అన్ని ఖర్చులు పోను సంవత్సరమునకు ఒక ఎకరానికి 01 లక్ష 20 వేల ఆదాయం సమకూరునని పేర్కొన్నారు. రైతులు తమ ఆయిల్ ఫామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక చార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపెనీ వారు రైతులకు ఇబ్బందికలగకుండా ప్రతి 20 కిలోమీటర్లకు ఒక సేకరణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంపెనీ వారు గెలలను కొనుగోలు చేసిన తర్వాత నియమ నిబంధన ప్రకారం 14 రోజుల్లోపు రైతు ఖాతాలకు డబ్బులు జమ చేయబడుతుందని చెప్పారు. మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడులు, లాభం పొందాలని ఆకాంక్షించారు. ఇతర వివరాల కోసం ఉద్యానవనాధికారి మెదక్ (8977714423), ఉద్యానవన అధికారి నర్సాపూర్(8977714422) సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన, పట్టి పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ ,ఉద్యానవన అధికారులు రచన, సంతోష్ కుమార్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ, జిల్లా ఆయిల్ ఫామ్ విస్తరణాధికారులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# పిల్లలకు పోషకాహారం బాధ్యతగా అందించాలి

- **కలెక్టర్ శశాంక**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం) :**
పిల్లల పెరుగుదలకు, పోషణ లోపం తగ్గించుటలో, బరువు లోపం లేకుండా పోషక ఆహారాలను అందిం చుటలో ప్రతి ఒక్కరు బాధ్యతగా, నిజాయితీగా పని చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికా రులకు సూచించారు. శుక్రవారం సమికృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమాధికారి శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం సెప్టెంబర్ 1 నుండి 30 వరకు సందర్భంగా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7 ప్రాజెక్టుల ద్వారా 1600 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రా లలో 1,44,000 పైచిలుకున్ పిల్లలు సేవలు పొందు తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని కమిటీలు క్రియాశీలకంగా పని చేయాలని, అంగన్వాడీ టీచర్లు, సహాయకులు చురుకుగా పని చేయాలన్నారు. సెప్టెంబర్ 1 నుండి 30 వరకు నిర్వహిస్తున్న పోషణ మాసంలో రక్తహీనత, పౌష్టిక ఆహారం లోపం పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పోషణ అభియాన్ ముఖ్య ఉద్దేశం చిన్న పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి పరిష్కరించడం అన్నారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలలో ప్రస్తుతం ఉన్న బరువు, ఉండాల్సిన బరువు వివరాలను నమోదు చేయాలని, పిల్లల్లో అనిమియా రాకుండా తగిన చర్యలు తీసుకో వాలని సూచించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించినప్పుడే ఫలితాలు బాగుంటాయని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, వార్డ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో అధికారు లందరు కలిసి సమన్వయంతో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సరైన పోషకాహార పద్ధతులు, సరైన త్రాగు నీరు, పరిశుభ్రత, టీకాలు, ఆరోగ్య సలహాలు సూచనలు అందిస్తూ పోషణ లోపం నుంచి పిల్లలను విముక్తం చేస్తూ ఆరోగ్య వంతులుగా మార్చ దానికి సూచనలు చేశారు. గ్రామస్థాయి కమిటీలు బాధ్యతగా పని చేయాలని, పిల్లల కచ్చితమైన బరువును నిర్ధారించాలని ఆదేశించారు. పిల్లలకు, తల్లిదండ్రులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, ఆరోగ్య అలవాట్లను అలవర్చుకుంటే పోషణ లభిస్తుందని వారికి తెలియజేయలన్నారు. పిల్లల ఎత్తు, బరువు ఎప్పటికప్పుడు కోలిచి అప్డేట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి పద్మజా రమణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, డీపీఓ సురేష్ మోహన్, రాష్ట్ర స్థాయి సీ.డీ.పీ.ఓలు, సూపర్ వైజర్లు, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌ది నియంతన పాలన : బిఆర్ఎస్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 నినాదం న్యూస్:**
రాష్ట్రంలో ప్రజా పాలన ముసుగులో రేవంత్ సర్కార్ నియంత పాలన సాగిస్తున్నారని బిఆర్ఎస్ నాయ కులు అన్నారు. తెలంగాణలో ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బిఆర్ఎస్ పార్టీకి కొత్తేమీ కాదని మర్పల్లి మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాజయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలతో ఎంత అణచి వేయాలని చూసినా ఉప్పెనల లేస్తామని, ప్రజా పాలన అని చెప్పి ప్రజలను కాంగ్రెస్ మోసం చేయ డమే కాకుండా అనేక అల్లర్లకు తెర లేపి ప్రజా సమస్యలను విస్మరిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చాలో తెలియక అనవసరమైన విషయాలపై దృష్టి పెట్టి ప్రజలను మోసం చేస్తుందని, రుణ మాఫీ పేరుతో రైతులను పూర్తిగా మోసం చేసిందని విమర్శించారు. మండల ప్రధాన కార్యదర్శి బి రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ మధుకర్, మాజీ కోఆప్షన్ మెంబర్ సాహెల్, రమేష్ మిత్ర, మండల ఉపాధ్యక్షులు అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌస్, మర్పల్లి టౌన్ ప్రెసిడెంట్ గఫార్, మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ సర్పంచులు పిర్యానాయక్, శ్రీకాంత్, జైహింద్ రెడ్డి, యాదయ్య, దీపక్, దయాకర్, సునీల్ తదితరులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

### బిఆర్ఎస్ నాయకుల అరెస్టు




**కొడంగల్ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు పాడికౌశిక్ రెడ్డి వర్సెస్ అరికెపూడి గాంధీల మధ్య జరుగుతున్న దాడిలో భాగంగా బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్, కొడంగల్, దౌల్తాబాద్ మండలాల్లోని బిఆర్ఎస్ నా యకులను పోలీసు స్టేషన్‌లకు తలిలిం చారు. ఈసం దర్భంగా నాయకులు మాట్లాడారు. పాడి కౌశిక్ రెడ్డిపై అరికెపూడి గాంధీ తన అనుచరులతో దాడి చేయించడం తగదని, దానికి నిరసన తెలి పేందుకు సిద్ధమవుతున్న తమను అరెస్టు చేయడం సరికా దన్నారు. ప్రజాపాలనా అంటున్న కాంగ్రెస్ పాలనలో నిర్బందాలు చేయడమేంటనీ ప్రశ్నిస్తున్నారు.

### బిఆర్ఎస్ నాయకుల అరెస్టు అక్రమం

**- మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్ రెడ్డి**



**కోహెడ, సెప్టెంబర్ 13 (నినాదం) :**
బిఆర్ఎస్ నాయకుల అరెస్టు అక్రమం అని ఆ పార్టీ నేతలు అన్నారు. కోహెడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులను హైదరాబాద్‌కు వెళ్లకుండా ముందస్తుగా కోహెడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే లేని న్యాయం సామాన్య ప్రజలకు ఉందా అని అన్నారు. తెలంగాణ ప్రజలు రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, గవ్వ వంశీధర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి జాగిరి కుమార స్వామి, మాజి ఎంపిటిసి తిప్పారపు నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ యాద అశోక్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు జాలిగాం శంకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గవ్వ కిషన్ రెడ్డి,వజ్జపల్లి శ్రీనివాస్, తిప్పారపు అనిల్ ,రాజశేఖర్లను అరెస్టు చేశారు.

pnb Oriental United Together for the better
पंजाब नैशनल बैंक పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర, సికింద్రాబాద్ సర్కిల్, 103, డోర్ నెం. 8-2-248/ఎ, మహర్షి హౌస్, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
ఫోన్ నెం. 040-23147032, ఇ-మెయిల్: cs8313@pnb.co.in

**స్వాధీనతా ప్రకటన**
(స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1) క్రింద)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 26.09.2023**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీత: శ్రీమతి వంకర్ లావణ్య (ఖాతా నెంబు. 919700930000046), తనఖాదారు & హామీదారు: వంకర్ బాబాజి మా యొక్క బి/ఓ: తూప్రాన్ (919700)** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 18.09.2023** నాటికి **రూ. 9,81,261.79 (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల అరవై ఒక్కటి మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే)** + తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొదలగునవి కలుపుకొని నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని కోరియున్నారు.
సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని **10 సెప్టెంబర్, 2024**న ఈ క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారులను/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **తేది: 31.08.2024** నాటికి గల **రూ. 10,98,921.79 (రూపాయలు పది లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై ఒక్కటి మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే)** + భవిష్య వడ్డీ, చార్జీలు మరియు వ్యయములతో, డిమాండ్ నోటీసు జారీ తరువాత ఏవైనా చెల్లించినవి మినహాయించి వాటి క్రింద వర్తించునని తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**
**(షెడ్యూల్): తనఖాపెట్టబడిన ఆస్తి:** శ్రీ వంకర్ బాబాజి, తండ్రి: వి దశరథ్ పేరున గల డాక్యుమెంట్ నెం. 1009/2010 గలది. తెలంగాణ రాష్ట్రం-502334, మెదక్ జిల్లా, తూప్రాన్ మం॥, మల్కాపూర్ గ్రా॥, బేగంపేట వద్ద 186.16 చ॥గ॥లు లేదా 155.64 చ॥మీ॥ల విస్తీర్ణములో గల ఇం.నెం. 2-82 (పాత ఇం.నెం. 2-57, 2-94) గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** గ్రామ పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** దుంపల చంద్రయ్య యొక్క గృహము, **తూర్పు:** గ్రామ పంచాయతీ రోడ్డు మరియు మామిండ్ల బాలయ్య గృహము, **పడమర:** 6-0" వెడల్పు వారసంది మరియు పాప నర్సింహులు యొక్క గృహము.

తేది: 10.09.2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

pnb Oriental United Together for the better
पंजाब नैशनल बैंक పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర, సికింద్రాబాద్ సర్కిల్, 103, డోర్ నెం. 8-2-248/ఎ, మహర్షి హౌస్, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
ఫోన్ నెం. 040-23147032, ఇ-మెయిల్: cs8313@pnb.co.in

**స్వాధీనతా ప్రకటన**
(స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1) క్రింద)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 21.06.2024**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **1. రుణగ్రహీత: మెస్సర్స్ ఈషాన్ టింబర్ & నాచురల్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, వ్యాపార చిరునామా:** కేరాఫ్: అనురాధ టింబర్ ఇంటర్నేషనల్, సర్వే నెం. 244, ఇం.నెం. ఎస్‌సిబి 1-19-089, చిన్న తోకట్ట గ్రా॥, సికింద్రాబాద్ కంటోన్మెంట్, సికింద్రాబాద్-500011. **2. శ్రీమతి చదలవాడ సుమతి,** రుణగ్రహీత, డైరెక్టర్ & హామీదారు మెస్సర్స్ ఈషాన్ టింబర్ & నాచురల్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, **3. శ్రీమతి చదలవాడ నీలిమ చౌదరి,** రుణగ్రహీత, డైరెక్టర్ & హామీదారు మెస్సర్స్ ఈషాన్ టింబర్ & నాచురల్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇరువురి నివాసం: ప్లాట్ నెం. 519/ఎ/1, రోడ్డు నెం. 28, ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డి దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033. **4. శ్రీ చదలవాడ శరత్ బాబు,** తనఖాదారు మరియు వ్యక్తిగత హామీదారు, నివాసము: ప్లాట్ నెం. 519/ఎ/1, రోడ్డు నెం. 28, ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డి దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 **(ఖాతా నెంబు: 0625253185524, 0625300067528) మా యొక్క బి/ఓ: ఎంజి రోడ్డు (బ్రాంచ్ ఐడి: 363100)** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 19.06.2024** నాటికి **రూ. 1,57,56,172.52 (రూపాయలు ఒక కోటి యాభై ఏడు లక్షల యాభై ఆరు వేల నూట డెబ్బై రెండు మరియు పైసలు యాభై రెండు మాత్రమే)** + తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొదలగునవి కలుపుకొని నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని కోరియున్నారు.
సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని **11.09.2024**న ఈ క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారులను/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **తేది: 19.06.2024** నాటికి గల **రూ. 1,57,56,172.52 (రూపాయలు ఒక కోటి యాభై ఏడు లక్షల యాభై ఆరు వేల నూట డెబ్బై రెండు మరియు పైసలు యాభై రెండు మాత్రమే)** + భవిష్య వడ్డీ, చార్జీలు మరియు వ్యయములతో, డిమాండ్ నోటీసు జారీ తరువాత ఏవైనా చెల్లించినవి మినహాయించి వాటి క్రింద వర్తించునని తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
**స్థిరాస్తి వివరణ (షెడ్యూల్) : (షెడ్యూల్):** సికింద్రాబాద్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, చిన్న తోకట్ట గ్రా॥ వద్ద సర్వే నెం. 244లో 625 చ॥గ॥లు లేదా 525 చ॥మీ॥ల విస్తీర్ణములో గల ఇం.నెం. ఎస్.సి.బి 1-19-089 భవనము మరియు భూమితో సహా యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** విక్రయదారునికి చెందిన భూమి, **పడమర:** 30' రోడ్డు, **ఉత్తరం:** విక్రయదారుని యొక్క భూమి, **దక్షిణం:** పొరుగువారి భూమి ఎ6. శ్రీ చదలవాడ శరత్ బాబు పేరున ఉన్నది.

తేది: 11.09.2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
ఉప్పల్ బ్రాంచ్, రీజనల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్
ఫోన్: 040-23208655/8332940061
ఈమెల్ / ఇ-మెయిల్: rohyd3rec@canarabank.com

**SARFAESI చట్టము 2002లోని సెక్షన్ 13(8) క్రింద రుణము విడిపించుకొనుటకు నోటీసు**

దిగువ వారికి: రుణగ్రహీత(లు): **1. మెస్సర్స్ హైమావతి లాబొరెటరీస్, ప్రొప్రైటర్ శ్రీ కె యశ్వంత్ సరోజ్ చౌదరి, ప్లాట్ నెం. 26/బి, బయోటెక్ పార్క్, ఫేజ్-3, కరకపట్ల, ములుగు మం॥, సిద్దిపేట-506343. 2. కె యశ్వంత్ సరోజ్ చౌదరి (లేట్ హైమావతి యొక్క చట్టబద్ధ వారసుడు), తండ్రి: లేట్ కె రంగా రావు, 28-194 (పాతది) 19-1-71, దార వారి రైస్ మిల్ రోడ్డు, జంగారెడ్డి గూడెం, వెస్ట్ గోదావరి జిల్లా-534447. హామీదారు(లు): 1. లేట్ శ్రీమతి కుంభ హైమావతి, భర్త: లేట్ కె రంగా రావు, 28-194 (పాతది) 19-1-71, దార వారి రైస్ మిల్ రోడ్డు, జంగారెడ్డి గూడెం, వెస్ట్ గోదావరి జిల్లా-534447. 2. కుంభ యోగేష్ భూషన్ చౌదరి (లేట్ కుంభ హైమావతి యొక్క చట్టబద్ధ వారసుడు), తండ్రి: లేట్ కె రంగా రావు, 28-194 (పాతది) 19-1-71, దార వారి రైస్ మిల్ రోడ్డు, జంగారెడ్డి గూడెం, వెస్ట్ గోదావరి జిల్లా-534447.**
సర్/మేడమ్,
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కును వినియోగించుకొనుటకు నోటీసు.
తెలంగాణ మరియు అంధ్రప్రదేశ్ రాష్ట్రముల కొరకు హైదరాబాద్‌లోని గౌరవనీయ హై కోర్టు ఆఫ్ జ్యూడికేచర్ నిర్దేశించిన విధి విధానాలకు అనుగుణంగా సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణకు ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
కెనరా బ్యాంక్, ఉప్పల్ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ తేది: **04.01.2024** ప్రకారం రూ. **1,20,47,799.15** (రూపాయలు ఒక కోటి ఇరవై లక్షల నలభై ఏడు వేల ఏడు వందల తొంభై తొమ్మిది మరియు పైసలు పదిహేను మాత్రమే) దానిపై **04.01.2024** నుండి పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వగైరాలతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కాని సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: **03.08.2024** నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ అస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు ప్రజాశక్తి (వెస్ట్ గోదావరి), విజయక్రాంతి (సిద్దిపేట) & ఎఎంపి (తెలుగు) మరియు ది ఇండియన్స్ మెయిల్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: **09.08.2024**న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం రూ. **1,31,23,886.77** (రూపాయలు ఒక కోటి ముప్పై ఒక్క లక్షల ఇరవై మూడు వేల ఎనిమిది వందల ఎనభై ఆరు మరియు పైసలు డెబ్బై ఏడు మాత్రమే) + తేది: **30.08.2024** నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే అఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న అస్తులను విడిపించుకోవలసిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) అస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా అసక్తిగల వారి నుండి అస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా
బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా
సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా
డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొను హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొను హక్కులు నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించేగలరు.
తేది: 30.08.2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, రీజనల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్
ఫోన్: 040-23208655/8332940061
ఈమెల్ /ఇ-మెయిల్: rohyd3rec@canarabank.com

**SARFAESI చట్టము 2002లోని సెక్షన్ 13(8) క్రింద రుణము విడిపించుకొనుటకు నోటీసు**

దిగువ వారికి: రుణగ్రహీత(లు): 1. వి సంజయ్ కుమార్ (మరణించిన రుణగ్రహీత వి రాజమణి యొక్క హామీదారు మరియు చట్టబద్ధవారసుడు), తండ్రి: వి యాదయ్య, ఇం.నెం. 2-2/185/24/24, మల్లికార్జున్ నగర్, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013. 2. వి ధనరాజ్ (మరణించిన రుణగ్రహీత వి రాజమణి యొక్క హామీదారు మరియు చట్టబద్ధవారసుడు), తండ్రి: వి యాదయ్య, ఇం.నెం. 2-2/185/24/24, మల్లికార్జున్ నగర్, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013. 3. వి విజయ్ కుమార్ (మరణించిన రుణగ్రహీత వి రాజమణి యొక్క హామీదారు మరియు చట్టబద్ధవారసుడు), తండ్రి: వి యాదయ్య, ఇం.నెం. 2-2/185/24/24, మల్లికార్జున్ నగర్, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013. 4. వి బాల్‌రాజ్ (మరణించిన రుణగ్రహీత వి రాజమణి యొక్క హామీదారు మరియు చట్టబద్ధవారసుడు), తండ్రి: వి యాదయ్య, ఇం.నెం. 2-2/185/24/24, మల్లికార్జున్ నగర్, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013.
సర్/మేడమ్,
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కును వినియోగించుకొనుటకు నోటీసు.
తెలంగాణ మరియు అంధ్రప్రదేశ్ రాష్ట్రముల కొరకు హైదరాబాద్‌లోని గౌరవనీయ హై కోర్టు ఆఫ్ జ్యూడికేచర్ నిర్దేశించిన విధి విధానాలకు అనుగుణంగా సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణకు ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
కెనరా బ్యాంక్, జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ తేది: **03.05.2024** ప్రకారం రూ **8,16,484.59** (ఖాతా **30457210001870** కొరకు రూ. **6,10,656.04** మరియు ఖాతా **304572100002501** కొరకు రూ. **2,05,828.55**) దానిపై **30.04.2024** నుండి పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వగైరాలతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కాని సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: **16.07.2024** నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ అస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు విజయ క్రాంతి (తెలుగు) మరియు ది సౌత్ ఇండియన్ టైమ్స్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: **25.07.2024**న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం రూ. **7,59,636.12** (రూపాయలు ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఆరు మరియు పైసలు పన్నెండు మాత్రమే) + తేది: **27.08.2024** నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే అఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న అస్తులను విడిపించుకోవలసిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) అస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా అసక్తిగల వారి నుండి అస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా
బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా
సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా
డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొను హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొను హక్కులు నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించేగలరు.
తేది: 27.08.2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# ఈవోల అరిగోస..!

- అన్ని బాధ్యతలు వారిపైనే
- నాలుగు నెలలుగా క్షణం తీరిక లేకుండా వ్యవసాయ విస్తరణ అధికారులు
- పనిభారం తగ్గించాలని విజ్ఞప్తి




**కోహెడ, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** కోహెడ వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) పనిభారంతో ఇబ్బంది పడుతున్నారు. మూడు నాలుగు నెలలుగా క్షణం తీరిక లేకుండా విధులు నిర్ధారించాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక పని పూర్తికాక ముందే, మరో పని అప్పగించడంతో ఏ పని చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. రుణమాఫీతో మొదలైన వీరి కష్టాలు పంట నష్టం సర్వే వరకు కొనసాగుతూనే ఉన్నాయి. మొత్తం గందరగోళం కావడంతో చైత్ర స్థాయిలో ఏఈవోలు తీవ్ర మనస్థాపాన్ని ఎదుర్కొంటూ ఉన్నారు. రైతులకు నేరుగా అందుబాటులో ఉండడంతో రుణమాఫీ కానీ రైతులు ఏఈవోలను నిలదీస్తున్నారు. ఇట్టి రుణమాఫీ గొడవ నడుస్తుండగానే, మరోవైపు పంటల సాగు నమోదు చేయాల్సిన బాధ్యత కూడా వాళ్లపైనే పడడంతో వారు పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతు కుటుంబాలను నిర్ధారించే బాధ్యతను కూడా ప్రభుత్వం వీరికే అప్పగించింది. దీంతో ఏఈవోలు రైతులు ఇళ్లకు వెళ్లి సర్వే చేస్తున్నారు. తాజాగా కొద్ది రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు పంటలు నీటి మునగడం, కొట్టుకుపోవడంతో నష్ట పరిహారం కోసం సర్వే చేయాల్సి ఉంది. ఈ బాధ్యతను కూడా అధికారులు ఏఈవోలు పైనే పెట్టారు. పని భారం తగ్గించే తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఖర్చులన్నీ ఏఈఓల జేబులో నుంచే..**

రైతు వేదిక నిర్వహణ బాధ్యతను అప్పటి ప్రభుత్వం ఏయూ లకు అప్పగించింది నిర్వహణ ఖర్చులు కింద ఒక్కో రైతువేదికకు ప్రతినెల రూ.9వేలు విడుదల చేయాల్సి ఉంది. ఈ నిధులో పరిశుభ్రతకు, రైతు శిక్షణ తరగతులకు, విద్యుత్ బిల్లులు తదితర వాటికి ఖర్చు చేయాల్సి ఉంటుంది. రైతు వేదికలు ఉపయోగంలోకి వచ్చి మూడున్నరేళ్లు కావస్తుంది. ప్రారంభంలో ఐదు నెలలు పాటు నిర్వహణ బిల్లులు చెల్లించారు. ఆ తర్వాత పైసా కూడా రాలేదు.

**విద్యుత్ బిల్లులుకు కటకట...**

కొంతకాలంగా వ్యవసాయ శాఖ ప్రతి మంగళవారం మీడియా కాన్ఫరెన్స్ రైతునేస్తం కార్యక్రమం నిర్వహిస్తుంది. దీనికి విద్యుత్ తప్పనిసరి. ఇప్పటికే రైతు వేదికల నిర్వహణ బిల్లులురాక ఇబ్బందులు పడుతున్నామని, మీడియా కాన్ఫరెన్స్ లతో ఖర్చులు తడిసి మోపెడవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. విద్యుత్బిల్లులు కూడా చెల్లించాలేని పరిస్థితి ఉందని, నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్నికోరుతున్నారు.

**ఏఈవోలే స్వీపర్లు...**

తక్కువ వేతనానికి రైతువేదికలను ఊడ్చడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. దీంతో కొన్నిచోట్ల ఏఈవోలే చీపురు చేతపట్టి శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏఈవోలు పట్టించుకోని రైతువేదికల్లో అపరిశుభ్రత నెలకొంది. దీంతోపాటు ఆఫీస్ సబార్డినేట్ను కూడా నియమించకపోవడంతో రైతు వేదికలకు తాళం తీసింది. డ్యూటీ మొదలుకొని ముగించుకొని ఇంటికి వెళ్లేవరకు అన్ని తామే వ్యవహరించాల్సి వస్తుందని ఏఈవోలు వాపోతున్నారు. సరైన నిర్వహణ లేకపోవడంతో కొన్ని చోట్ల దర్వాజలు, కిటికీలు చెదలు పడుతున్నాయి. మరోవైపు గ్రామాలకు దూరంగా నిర్వహించిన రైతు వేదికలకు భద్రత లేకుండా పోయింది.

## సీతారాం ఏచూరి మృతి కార్మిక వర్గానికి తీరని లోటు

- ఏచూరి సంస్మరణ సభలో అఖిలపక్ష నేతలు



**మణుగూరు సెప్టెంబర్ 12( నినాదం న్యూస్) :** దేశ వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాల భారత మేధావి సీతారాం ఏచూరి మరణం దేశమేధా వర్గానికి తీరని లోటు, శుక్రవారం మణుగూరు సిపిఎం పట్టణ కార్యాలయంలో జరిగిన ఏ చూరి సంస్మరణ సభలో అఖిలపక్ష నేతలు ఘన నివాళి అర్పించారు. సంస్మరణ సభలో అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ దేశం ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు మంచి మేధావుని కోల్పోవడం బాధాకరమైన విషయమని ఈ లోటును ఎవరూ సమకూర్చలేరని పేర్కొన్నారు. పాలకుపక్షాల తరుపున పెద్దల సభలో నిలదీసే ప్రశ్నించే గొంతు ఈరోజు మూగబోయిందని వారు అన్నారు. నిస్సహిత నిరుపేదల గుండెల్లో శిరస్మరణీయంగా నిలిచిపోయిన ఎర్రని జెండా వాలిపోయిందని అన్నారు.

## కొత్త విద్యుత్ కనెక్షన్‌కు దరఖాస్తులు

- విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు




**ఆళ్లపల్లి సెప్టెంబర్ 13 నినాదం న్యూస్** ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల విద్యుత్ వినియోగదారులకు మనవి కొత్త విద్యుత్ కలెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకునేవారు గృహ కనెక్షన్ కొరకైతే 1 కెవి డబ్ల్యు లోడ్ కి 1790 రూ, వాణిజ్య 1 కెవి డబ్ల్యు లోడ్ కి 2720రూ, వ్యవసాయ కనెక్షన్ 5 హెచ్పి లోడుకి 5295రూ, స్థానిక మీసేవల నందు దరఖాస్తు చేసుకోగలరని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసిన తర్వాత అంచనా వ్యయంను బిల్లు ఆన్లైన్ లేదా బ్యాంకులో చెల్లించగలరని అన్నారు.

## భగత్ సింగ్ సెంటర్‌లో మహా అన్నదానం



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 13 నినాదం న్యూస్** శ్రీ వరసిద్ధి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భగత్ సింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మండపం వద్ద శుక్రవారం గ్రామ పెద్దలు అబ్బు నాగేశ్వరరావు, జానకమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ రతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్బు నాగేశ్వరావు మాట్లాడుతూ గణనాథుని మండపం వద్ద ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితిగా వస్తుందని, ఈ అవకాశం గణనాథుడు ఇచ్చిన వరమని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్సవం కమిటి అలాగే గ్రామస్తులు అందరికీ ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అనుమోల వెంకటేశ్వరరావు, నరెడ్ల వెంకన్న సంక ప్రభాకర్, బూరుగడ్డ రాములు,నువ్వుల నరసింహారావు,దీకొండ మల్లేష్, గణేష్ ఉత్సవ కమిటీ పానుగంటి సతీష్,గణేష్,సంపత్,సాయి,పరమేష్,కిరణ్,వెంకటేష్,సందీప్ సాగర్, మద్దెల వెంకటేశ్వర్లు,సన్ని,మహేష్,బన్ని వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## 15న హైదరాబాద్‌కు కాంగ్రెస్ శ్రేణులు



**కొల్చారం సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్ )** నూతన పిసిసి అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టనున్న గౌరవనీయులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలుపడానికి హైదరాబాదులోని గాంధీ భవన్ వెళ్లనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు 15వ తారీకు ఆదివారం కొల్చారం మండల కేంద్రం నుండి నర్సాపూర్ వెళ్లడానికి అందరూ అనగా మండల కార్యవర్గ సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు చైర్మన్లు. అధిక సంఖ్యలో పాల్గొని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## గణేష్ మండపాలకు సేనాపతి వితరణ

- బిజెపి రాష్ట్ర నాయకులు సేనాపతి మురళీకృష్ణ



**ఇల్లందు,సెప్టెంబర్13(నినాదం న్యూస్):** 2024 గణేష్ ఉత్సవాలకు భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సేనాపతి మురళీకృష్ణ తన భక్తిని చాటుకొని విగ్రహాలు డబ్బులు రూపంలో అన్నదానాలకు,రైస్ బ్యాగులు ఇచ్చి తన భక్తిని చాటుకున్నారు. మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో గడి మైసమ్మ కమిటీ జేబీఎస్ స్కూల్ మండపానికి రూ.15,016 రైస్ బ్యాగ్ వితరణ చేశారు. ఎన్జీఓఎస్ కాలనీకి చెందిన వాయిసేన ఉత్సవ కమిటీకి రూ.5016, సివిల్ లైన్ యూత్ విగ్రహంతో పాటుగా రైస్ బ్యాగ్,జవహర్ స్కూల్ లైన్ సివిల్ లైన్ విగ్రహ పీఠం,19వ వార్డులో గంగపుత్ర యూత్ కమిటీకి విగ్రహ వితరణ,మన వైద్యశాల వెనుక గల విగ్రహానికి అరకింట రైస్ అన్నదానానికి వితరణ చేశారు.అదేవిధంగా పలు అన్నదాన కార్యక్రమాలకు బియ్యం అందచేసి గణపయ్యపై ఉన్న భక్తిని చాటుకున్నారు.శుక్రవారం జరిగిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మురళీ కృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**త్వరలో రెండో విడత ప్రజాపాలన**
**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**




**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత ఇరిగేషన్ ఏఈలు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్స్ తో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సమర్ధ వంతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, ఎల్ఆర్ఎస్ కింద మొత్తం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల వర్గీకరణపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పంచాయతీరాజ్ ఇరిగేషన్ సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెండో విడత ప్రజా పాలన ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఈ ప్రక్రియ కొనసాగించడానికి సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈనెల 17వ తారీఖున ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని. అన్ని పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయపతాక ఆవిష్కరణ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఇన్చార్జ్ అధికారి కరుణాకర్, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఇరిగేషన్ ఏఈలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకులు

**కొడంగల్, సెప్టెంబర్13, నినాదం న్యూస్** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద సాటి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అనుచరులతో దాడి చేసిన ఘటనపై బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిరసనకు బయలుదేరిన బిఆర్ ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష ఎమ్మెల్యే పై దాడి జరిగిన ఘటనపై నిరసన తెలిపే హక్కు లేదా? ప్రజాస్వామ్యంలో అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు రవిగౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎఫ్ ఎస్ సలాం, మాజీ కోఆప్షన్ మెంబర్ జలీల్, బండ శ్రీనివాస్, రాఘవేందర్ రెడ్డి, రాముగౌడ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## నిమజ్జనానికి సందిగ్ధానికి తెర

- సత్యనారాయణపురం చెరువులో ఏర్పాట్లు






**ఇల్లందు,సెప్టెంబర్13(నినాదం న్యూస్):** ఇల్లందులో వినాయక విగ్రహాల నిమజ్జనానికి స్పష్టత వచ్చింది.ఈ నెల 17న నిమజ్జనం ఉండగా రెండు రోజుల క్రితం నిమజ్జన ఏర్పాట్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులతో ఖమ్మం జిల్లా సింగరేణి మండలం టేకులగూడెం గ్రామ పరిధిలోని ఆట్ నెంబర్ చెరువును పరిశీలించి దిశా నిర్దేశం చేసిన విషయం విధితమే. కాగా టేకులగూడెం మృత్యపారిశ్రామిక సహకార సంఘం రైతులు,గ్రామస్తులు చెరువులో నిమజ్జనం చేయొద్దంటూ హెచ్చరిక బోర్డులతో ఏకంగా రక్షణ కవచం ఏర్పాటు చేశారు. దీంతో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ యాదగిరి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అభిప్రాయాలను సేకరించారు. ఈ దఫా గణేష్ విగ్రహ నిమజ్జనానికి మున్సిపల్ పరిధిలోని సత్యనారాయణపురం దర్గాకు వెళ్లే మార్గమధ్యంలో ఉన్న చెరువులో నిమజ్జనం ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా గత కొన్నాళ్లుగా గణనాధులను స్వాగతం పలికేందుకు జగదంబ సెంటర్ వద్ద వేదికను నిర్వహించే ప్రజాప్రతినిధులు నిమజ్జన చెరువు మారడంతో పాత బస్టాండ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలచే గణనాధులను స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. నిమజ్జన సమయంలో ఎవరికి ఇబ్బంది కలగకుండా సింగరేణి సంస్థ సహకారంతో భారీ క్రేన్ ఏర్పాటు చేస్తున్నట్లు,పోలీస్ శాఖ సహకారంతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు,విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో సందిగ్ధానంలో ఉన్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,ప్రజలకు స్పష్టత రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. సమావేశంలో సిఐ బత్తుల సత్యనారాయణ,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## పల్గుట్ట ఆంజనేయస్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



**చేవెళ్ళ సెప్టెంబర్ 13( నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం పల్గుట్ట గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కమిటీని నూతనంగా ఆరుగురు సభ్యులతో కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా గంగిడి బుచ్చి రెడ్డి,కమిటీ సభ్యులుగా మల్గారి కృష్ణారెడ్డి, బుయ్యని జంగయ్య గౌడ్,పామేన(పావని) జంగయ్య, మల్గారి నరసింహారెడ్డి,మడుపతి శివుడులను ధర్మకర్తలుగా నియమించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, కమిటీ సభ్యులచే ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన చైర్మన్, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండు యాదవ్, మండల కార్యదర్శి రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, గ్రామ పెద్దలు దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి ,బోజిరెడ్డి ,రవీందర్ రెడ్డి ,బుచ్చిరెడ్డి ,శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, సుభాష్ రెడ్డి, మల్లారెడ్డి, జంగారెడ్డి, ప్రతాప్ రెడ్డి, జంగారెడ్డి, శివ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,బాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద అన్నదానం

గణేష్ ఉత్సవాలలో భాగంగా పలు వినాయక మండపాల వద్ద పెద్దఎత్తున్న అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



**న్యూ శ్రీనివాస్‌నగర్ గణేష్**

**కాప్రా సెప్టెంబర్13 : నినాదం న్యూస్** కాప్రా వినాయక ఉత్సవాల సందర్భంగా న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవాలలో భాగంగా ఓబిసి రాష్ట్ర కన్వీనర్ మేదరి రామలింగం, సింగం కిరణ్, సందీప్ గౌడ్, ఆంజనేయులు,సురేష్, పాల్గొని గణేష్ని కి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు న్యూ శ్రీనివాస్ నగర్ అధ్యక్షులు విజయేందర్ పటేల్ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ మేదరి రామలింగం,మాట్లాడుతూ వినాయకుని కృపా కటాక్షం అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం కిరణ్ సందీప్ గౌడ్ ఆంజనేయులు సురేష్ పాల్గొన్నారు.


### విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరి పైన ఉండాలి : ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల,సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** విశ్వేశ్వరుడి చల్లని దీవెనలు ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఎమ్మెల్యే కాలె యాదయ్య పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం స్థానిక నాయకుడు సామ విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య అన్న ప్రసాదాన్ని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎదిరె రాములు, సామ విఠల్‌రెడ్డి, కరికె సత్యనారాయణ, నరేందర్ గౌడ్, చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



### దుర్గ భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

**కొల్చారం సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామం వినాయక నవరాత్రి ఉత్సవాలు భాగంగా శ్రీ దుర్గా భవాని మండలి వద్ద శుక్రవారం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ఏడో రోజు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గ భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో మండలి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా అన్న ప్రసన్న వితరణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు పెద్ద ఎత్తున గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ప్రతి సంవత్సరం దుర్గా భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని దుర్గ భవాని గణేష్ మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మకపల్లి దుర్గాప్రసాద్, కొడిపల్లి కృష్ణ, తిమ్మకపల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



### అన్నింటిలో కన్నా అన్నదానమే గొప్ప దానం

- కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, సిఐ బత్తుల సత్యనారాయణ



**ఇల్లందు,సెప్టెంబర్12(నినాదం న్యూస్):** అన్నింటిలో కన్నా అన్నదానమే గొప్ప దానం అని కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,సిఐ బత్తుల సత్య నారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సుభాష్ నగర్ పంచాయితీ మసీదు లైన్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. కమిటీ సభ్యులు చిలివేరు వీరభద్రం,ఇల్లందు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్,ఏటుకూరి కోటేశ్వరరావు, ఈసం భద్రయ్య,తాటి భద్రయ్య,బుగ్గ సూరయ్య,సమ్మేటి వెంకన్న,రెడ్డి బోయిన వంశీ,తదితరులు పాల్గొన్నారు.

### గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు,సెప్టెంబర్12(నినాదం న్యూస్):** విఘ్నాలను తొలగించే గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని నెహ్రూ నగర్ సిఎస్ఐ చర్చ్ ఏరియాలో కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జడ్జికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్,ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర రావు,సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్,24వ వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ తార,శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు,సభ్యులు పాల్గొన్నారు.



# వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడంతో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం శ్రీరంగపూర్ మండలంలోని ఎస్సి వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో డార్మీటరీ ని పరిశిలించడంతో పాటు ఆహార పదార్థాల నిలువ రిజిస్టరు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాల సామాగ్రి వచ్చినప్పుడు విధిగా మెస్ కమిటీ విద్యార్థుల సంతకాలు రిజిస్టరులో తీసుకోవాలని సూచించారు.
వసతి గృహం ఆవరణలో ఉన్న గుంతలో నీటి నిల్వను గమనించిన కలక్టర్ ఉపాధి హామీ పని ద్వారా గుంతను పూడ్పించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.
శేరిపల్లి శివారులో రంగసముద్రం నీటి ద్వారా దెబ్బతిన్న వ్యవసాయ పొలాలను పరిశీలించిన కలక్టర్
ఇటీవల అధిక వర్షాల వల్ల రంగసముద్రం నుండి నీటి విడుదల ద్వారా దిగువన ఉన్న పంట పొలాల్లో జరిగిన నష్టాన్ని కలక్టర్ పరిశీలించారు. రంగాసముద్రం నుండి నీటి విడుదల జరిగినప్పుడు దిగువన నిర్ణీత కాలువ లేకపోవడం వల్ల నీరు పంట పొలాల వెంట అధికంగా పారడంతో పంటలు కొట్టుకుపోతున్నాయని రైతులు కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ శాఖ ద్వారా సర్వే చేయించి పరిష్కార మార్గాలు చూస్తామని చెప్పారు.
ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి
రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన కలక్టర్ ఆంగ్ల మాధ్యమంలో బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్త పోస్టు గత మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న విషయాన్ని గ్రామస్తులు కలక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే భర్తీ చేస్తామని చెప్పారు.
రంగాపూరు ఘాట్ వద్ద పోలీస్ పహారా పెట్టండి వినాయక నిమజ్జనానికి రంగపూర్ ఘాట్ వద్దకు తీసుకువస్తే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను, ఎంపీడీఓ ను ఆదేశించారు.

**పెబ్బేరు - వనపర్తి రహదారి విస్తరణ పనులు ప్రారంభించండి**

పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రహదారి విస్తరణ పనులు రోడ్డు పై నుండి విద్యుత్ స్తంభాలను పక్కకు జరపాల్సి ఉండటంతో విస్తరణ పనులు ఆగిపోయినట్లు మున్సిపల్ కమిషనర్ కలక్టర్ దృష్టికి తెచ్చారు. పరిశీలించిన కలక్టర్ విద్యుత్ స్తంభాలు మార్చేందుకు అవసరమైన నిధులు మున్సిపాలిటీ నుండి సగం ఇవ్వాలని మిగిలిన సగం కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి ఇవ్వనున్నట్లు తెలిపారు. వారం లోపల రోడ్డు విస్తరణ పనులు పునఃప్రారంభం కావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాలిటీ లో ఉన్న మహాత్మ జ్యోతి భా పాపులే బి.సి. బాలికల గురుకుల పాఠశాలను కలెక్టరు సందర్శించారు ఆహార పదార్థాల రిజిస్టరు ను పరిశీలించిన కలక్టర్ స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సంతకాలు విధిగా తీసుకోవాలని సూచించారు.
గురుకుల పాఠశాలకు 460 మంది విద్యార్థిని లు ఉన్నారని, డార్మెటరీ, తరగతి గదులు ఒకే చోట ఉండటం, సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం, వర్షాకాలంలో గదులు వర్షపు నీటితో కురవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరో భవనంలోకి మార్చవలడిందిగా ప్రిన్సిపాల్ కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలక్టర్ మంచి భవనం చూసి ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ నీ సూచించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలి పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలక్టర్ ఏ.ఎన్ సి., ఈ.డి.డి. రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి త్రైమాసికంలో నమోదు చేసిన గర్భిణీలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ సమయానికి వైద్యం అందిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవం జరిపించే విధంగా చూడాలని సూచించారు. పెబ్బేరు మండల అభివృద్ధి అధికరింకార్యాలయంలో స్థానిక సంస్థల ఎలక్టరల్ రోల్ ప్రకటనను పరిశీలించిన కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం శుక్రవారం అన్ని పంచాయతీ కార్యాలయాల్లో, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉండగా జిల్లా కలెక్టర్ పెబ్బేరు ఎంపీడిఓ కార్యాలయంలో తనిఖీ చేశారు. జాబితాలో ఏమైనా తప్పులు ఉన్నాయా అని పరిశీలించారు. పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆది శేషు, మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, శ్రీరంగాపూర్, పెబ్బేరు తహశీల్దార్లు, ఎంపీడీఓ, డిప్యూటీ డి.యం అండ్ హెచ్. ఒ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవలిక, మెడికల్ ఆఫీసర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## భూపాలపల్లి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) ఇన్స్పెక్టర్ గా ఎన్ వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 ఎస్ ఐ బ్యాచ్ కు చెందిన వెంకటేశ్వర్లు మంథని సీఐ గా పని చేస్తూ, భూపాలపల్లి సిసిఎస్ ఇన్స్పెక్టర్ గా బదిలీ అయ్యారు. సీసీఎస్ లో బాధ్యతలు చేపట్టిన తరువాత ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరేని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నిర్వహించాల్సిన విధులపై ఎస్పీ దిశా నిర్దేశం చేశారు.

## ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి... - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(ములుగు) సెప్టెంబర్ 13(నినాదం):** సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ ఆవరణలో సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు జరుగుతాయని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, సోమవారం మధ్యాహ్నం నాటికీ ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధం కావాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్ల పై ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు విధిగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి జిల్లా అధికారులు, సిబ్బంది అంతా తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కె. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం ఒక ప్రజా పోరాట యోధుడిని కోల్పోయింది

- దేశ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా సీతారాం ఏచూరి గుర్తింపు
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు) సెప్టెంబర్ 13(నినాదం న్యూస్ ):** అణగారిని వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన ఒక ప్రజా పోరాట యోధుడిని దేశం కోల్పోయిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. డిల్లీ ఎయిమ్స్ హాస్పటల్ లో ఊపిరి తిత్తుల సమస్యతో వామపక్ష యోధుడు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తుది శ్వాస విడువగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాలుగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ భారత కమ్యునిస్టు రాజకీయాల పై చెరగని ముద్ర వేసుకున్న ప్రజా ఉద్యమకారుడు సీతారాం ఏచూరి అని, అలాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం నిజంగా భాదకారమన్నారు. పార్లమెంటులో ఎన్నో సమస్యలను ప్రజల కోసం చర్చించి, ప్రశ్నించిన మేటి నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారం ఏచూరి మృతిపట్ల ఆమె ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖాన తనిఖీ



**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్13 (నినాదం న్యూస్ )** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు మంచిర్యాల్ లోని హమాలీవాడ లో ఉన్న బస్తీ దవాఖానను సందర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ బస్తీ దవఖాన ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సంతృప్తి వ్యక్తం చేసినారు ద్వారా మాతా శిశు సంరక్షణ ఆరోగ్య మహిళ కార్య క్రమం చిన్న వ్యాధులకు చికిత్సలు జాతీయ ఆరోగ్య కార్య క్రమాలు పైన అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా దవఖానాలు ఆరోగ్య కార్యక్రమాల పైన ఉన్న ఐఇసి అవగాహన కార్యక్రమాల పైన సమీక్ష చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య వైద్యాధికారి స్టాఫ్ నర్స్ వెంకట సాయి, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీ అధికారి పాల్గొన్నారు.

## జిల్లాలో సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటు: కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్ ):** జిల్లాలో ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల సమీపంలో చేపట్టిన మందుల నిల్వ కేంద్రం నిర్మాణ పనులను ఆర్.ఎం.ఓ. శ్రీధర్, ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల నిల్వ కేంద్రంలో హైదరాబాద్ నుండి వచ్చిన మందులను నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. మందుల నిల్వ కేంద్రం నుండి మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్ లలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆర్యోగ కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతకు ముందు ఆదిలాబాద్ జిల్లా నుండి మందులు సరఫరా జరిగేదని, ప్రజల సౌకర్యార్థం స్థానికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద వస్తే ఆదుకునేది సెన్సేషనల్ అగ్రి సంస్థ

### వరద బాధిత విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ





**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 13(నినాదం న్యూస్ ):** కురిసిన అకాల వర్షానికి మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట ప్రభుత్వ పాఠశాలలో నీరు వచ్చి చేరడంతో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ లు పూర్తి గా తడిచి ముద్దవ్వడంతో చదువుకోడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వార్తా పత్రికల ద్వారా తెలుసుకున్న సెన్సేషనల్ అగ్రి గ్రూప్ అధినేత తాళ్లూరి సతీష్ కుమార్ దంపతులు దాతృత్వాన్ని చాటుకుని విద్యార్థులకు నోట్స్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వరద బాధితులకు కూడా నిత్యవసర సరుకులను అందజేసి ఆదుకున్నారని, సేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడు ముందంజలో ఉంటూ విజయవాడ ప్రజలకు జరిగిన నష్టాన్ని చూసి చలించి పోయారని వారి రోదనలు చూసే ఎవరికైనా చలించక తప్పదు అన్నారు. సొంత గ్రామంలో ప్రభుత్వం నిర్మించాల్సిన ప్రభుత్వ పాఠశాలను సొంత నిధులతో నిర్మాణం చేశారన్నారు. ఎల్లంపేట లోని ప్రభుత్వ పాఠశాలకు భవిష్యత్తులో ఏదైనా సహాయం కోరితే చేయడానికి ఎల్లప్పుడూ సంస్థ అండగా ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంతటి సహకారాన్ని అందిస్తున్న సంస్థ ప్రతినిధులకు చిరు సత్కారంగా సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెన్సేషనల్ గ్రూప్ సంస్థ భూపాల్ రెడ్డి, కృష్ణ,రమేష్, సుధాకర్, రఫి,రవి, రాజేష్,పాఠశాల హెడ్మాస్టర్ భాస్కర్,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే దమ్ము లేక అరాచకాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) :** అభివృద్ధి చేసే దమ్ము లేక టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేస్తున్నదని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై .వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం జిల్లా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో వ్యతిరేకత పెరుగుతున్నదని హైడ్రాతో పేదల ఇల్లు కూల్చడమే కాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు గుండాలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి సభ్యులు జీడి భిక్షం, కౌన్సిలర్లు తాహేర్ పాష, నాయకులు ఆకుల లవకుశ,బత్తుల జానీ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో జిల్లాలో అపార నష్టం : కలెక్టర్ తేజస్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 ( నినాదం న్యూస్) :** జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన అపార నష్టం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ శాఖల వారీగా నివేదికను రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీలో వరదలతో యర్రమళ్ళ వెంకటేశ్వర్లు, నాగ మురళి కృష్ణ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి ఐదు లక్షల మరియు పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేశామని అన్నారు. అదేవిధంగా మృతి చెందిన పశువులకు 13 లక్షల రూపాయల అంచనా వేయడం జరిగిందని తెలిపారు. నీటి పారుదల శాఖ ద్వారా జిల్లాలో 40 మైనర్ ఇరిగేషన్ 13 మేజర్ ఇరిగేషన్ స్కీములు దెబ్బతిన్నాయని వాటి మరమ్మత్తు లకు 24. 30 కోట్ల రూపాయల అంచన వేశామని వివరించారు.

## చదువులో ఫెయిలయ్యామని ఆత్మహత్యలు చేసుకోరాదు

- విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే విజయం సాధిస్తారు
- జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్. యశోద



**చౌటుప్పల్, సెప్టెంబరు 13(నినాదం న్యూస్):** విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని ఉన్నత శిఖరాలను అధిరోహించి యువత ముందుకు వెళ్లాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్.యశోద అన్నారు. చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో ఆత్మహత్యల నివారణ వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఫెయిలయ్యామని ఆత్మహత్యలు చేసుకోరాదని,జీవితం ఎంతో విలువైనదని,చదువు ద్వారా భవిష్యత్తు దొరుకుతుందన్నారు. కానీ చదువు మాత్రమే భవిష్యత్తు కాదని, జీవించడానికి అనేక మార్గాలు ఉన్నాయని తెలియజేశారు. భవిష్యత్తుపై ఆశలు ఉంచుకొని జీవితానికి ఒక లక్ష్యం అంటూ ఏర్పరచుకోవాలని అన్నారు. చిన్న చిన్న విషయాలకు ఇంట్లో నుంచి పారిపోవడము ఆత్మహ త్యలు చేసుకోవడం చేయరాదని ఏద్కెనా సమస్యలు ఉంటే అమ్మ నాన్నలతో, మిత్రులతో, శ్రేయోభిలాషులతో ,ఉపాధ్యాయులతో ,పంచుకొని దృఢంగా ధైర్యంగా జీవితం కొనసాగించాలన్నారు. అలాంటి సమస్యలు ఏమున్నా టోల్ ఫ్రీ నెంబర్14416 ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. డిఐఓ రామకృష్ణ మాట్లాడుతూ చదువులో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు పరిష్కారం కాదని బ్రతకడానికి ఇంకెన్నో మార్గాలు ఉన్నాయని మానవ జన్మ పొందడం ఎంతో అదృష్టమని దాన్ని విచ్ఛిన్నం చేసుకోవద్దని, సమస్యలు అనేటివి వస్తూ పోతూ ఉండే అలల లాంటివని వాటిని ఎదుర్కోవడం నేర్చుకోవాలని అన్నారు. డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్ ,డాక్టర్ ప్రీతి స్వరూప్ సైకియాట్రిస్ట్ మాట్లాడుతూ మీకు సహాయం చేయడానికి ఉపాధ్యాయులు, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు ఉన్నారని మీకు ఏలాంటి మానసిక ఆందోళన ఉన్న వారిని సంప్రదించి వారి ద్వారా పరిష్కారం పొందాలని, ఎవరు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కవిత ,డా.సంపత్ , డా.స్వప్న , సిహెచ్ఓ మనోహర్,మధుమోహన్ రావు, సత్యనారాయణ, ఇస్తారి, రేణుకా, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని మంత్రి..

- బీజేపీ నాయకులు చల్లా నారాయణరెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (మహాముత్తారం) సెప్టెంబర్ 13(నినాదం):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి మంథని నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని బీజేపీ నాయకులు చల్లా నారాయణరెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని స్తంభంపల్లి- ములుగుపల్లి గ్రామాల మధ్య బురదమయమైన రోడ్డును సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా అధికారం చలాయిస్తున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హయాంలో మంథని నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలోనే నిలిచిపోయిందని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అయన కొడంగల్ నియోజకవర్గానికి రూ. 1500 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని, మంత్రిగా శ్రీధర్‌బాబు మాత్రం మంథని నియోజకవర్గాన్ని పట్టించుకోవడం లేదన్నారు. అత్యున్నతమైన పదవి అనుభవిస్తూ, భోగభాగ్యలు అనుభవిస్తూ, ప్రజా సంక్షేమం,అభివృద్ధిని పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మహాముత్తారం మండలం స్తంభంపల్లి గ్రామంలో రోడ్లను పట్టించుకునే నాధుడే లేదని, స్తంభంపల్లి నుండి ములుగుపల్లి రోడ్డు తక్షణమే నిధులు కేటాయించి, రోడ్డు పనులు ప్రారంభించాలని బీజేపీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. హైదరాబాద్, అమెరికా టూర్లే కాకుండా ఓట్లు వేసి గెలిపించిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి పసుల శివ, సీనియర్ నాయకులు బౌత్ లచ్చయ్య, బూత్ అధ్యక్షులు పసుల లక్ష్మణ్, మంద రాజు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలి..

### ఫ్రెషర్స్ వేడుకలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు









**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 13 (నినాదం):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా విద్యనందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు సరైన టాయిలెట్లు లేవని పలువురు విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎమ్మెల్యే కళాశాలలో నెలకొన్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రావాలని కళాశాల ప్రిన్సిపాల్ ను కోరారు. అనంతరం ఎమ్మెల్యేకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల పదో వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి. శుక్రవారం కుటుంబ సమేతంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వినాయక మండపాల వద్దకు వెళ్లి గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు పడాలని రైతులు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని గణపతిని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిని రాధా సదానందం యూత్ సభ్యులు కందారపు రాజేష్ బత్తుల శ్రీకాంత్ గోపి వెంకట నరసయ్య దిద్ది సతీష్ శ్రీనివాస్ రెడ్డి రాజు రవితేజ సాయి రాకేష్ ఈసారి వంశి శివకృష్ణ రాజేష్ అజయ్ శ్రీరాములు సదానందం రామారావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జమ్మికుంటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### -జమ్మికుంట పట్టణ ఏఈ సురేష్

**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలో నేడు పలుచోట్ల ఉదయం 12:30 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పట్టణ ఏఈ సురేశ చారి ఒక ప్రకటన తెలిపారు. రెండో శనివారం సందర్భంగా పట్టణంలోని సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాను ఈ క్రింది ఏరియాలలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు మోతులగూడెం మారుతి నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ దుర్గా కాలనీ అంబేద్కర్ కాలనీ పాత మార్కెట్ ఏరియా మసీద్ ప్రాంతం మాచినపల్లి గ్రామం మోత్కులగూడెం ఇండస్ట్రియల్ ఏరియా లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల నూతన శఖం ప్రారంభం



**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):**
తెలంగాణ పట్టభద్రులకు భరోసా, ప్రముఖ విద్యావేత్త అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి నేడు కరీంనగర్ కొత్తపల్లిలో క్యాంప్ ఆఫీసును వేదమంత్రాల మధ్య, బ్రాహ్మణోత్తములచే ఆశీర్వాదాలు అందుకొని, తల్లిదండ్రుల, విద్యాసంస్థల యాజమాన్యాలు, అభిమానుల, శ్రేయోభిలాషుల నడుమ క్యాంప్ ఆఫీస్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఎన్ఆర్ మాట్లాడుతూ, పట్టభద్రుల సంక్షేమానికి చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరూ వీఎన్ ఆర్ ను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీగా గెల్పించండి పట్టభద్రలకు పిలుపునిచ్చారు.


## గాయత్రీనగర్‌లో కుంకుమ పూజలు అన్నదానం

**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):**



స్థానిక 47డివిజన్ గాయత్రి నగర్ లోని వరసిద్ధి వినాయక మండపం వద్ద శుక్రవారం రోజున వినాయక ఉచ్చవ నిర్వహకులు కుంకుమ పూజలు నిర్వహించగా పూజారి మహేశ్వర శర్మ, ఆధ్వర్యంలో పూజలు చేయగా పెద్ద ఎత్తున మహిళలు హాజరై కార్యక్రమం విజయవంతం చేశారు. అనంతరం స్థానిక 47డివిజన్ కార్పొరేటర్ ఎండి షార్పొద్దీన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించడం జరిగింది.ముఖ్యాతిధిగా వన్ టౌన్ సిఐ సరిలాల్ హాజరై గణపతిని దర్శించుకొని పూజలు చేశారు.స్థానిక కార్పొరేటర్ తో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉచ్చవ నిర్వహకులు గూట్ల శంకర్, మోసర్ల రాంరెడ్డి, ఇమ్మాడోజు కనుకయ్య, కాసర్ల శ్రీనివాస్, బైరి శ్రీనివాస్,ఎం సత్యనారాయణ, విలక్ష్మి నారాయణ, పూసాల సంపత్, జి గోపి,బి కనుకయ్య,నాగమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం



**వెల్గటూర్,సెప్టెంబర్13(నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్గో లాజిస్టిక్ సేవలను కరీంనగర్ రీజియన్ ఏటిఎమ్ వి.రామారావ్ ప్రారంభించారు.కార్గో సేవలు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర,కర్ణాటక,మహారాష్ట్రలలో కూడా అందుబాటులో కలవు.కావున వెల్గటూర్ మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కార్గో లాజిస్టిక్స్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోగలరని అలాగే వేగంగా,భద్రంగా,అతి తక్కువ ధరలలో వినియోగదారుల పార్సల్లను పంపబడును,చేరవేయబడునని తెలిపారు.ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సేల్స్ టీం లీడర్ రాజు,సేల్స్ టీం మెంబర్ రమేష్,ఆపరేషన్ టీమ్ మెంబర్ వేణుగోపాల్,వెల్గటూర్ డిస్ట్రిబ్యూటర్ బందెల నరేష్ పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ ఖబర్దార్ ఒళ్ళు దగ్గర పెట్టుకో

- పిచ్చిపిచ్చిగా కూతలు కూస్తే నీ అంతు చూస్తాం
- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కించపరిచినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి..
- బ్లాక్ మెయిల్ చేసిన చరిత్ర నీది కాదా..?
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజేందర్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్ ):**
బతకడానికి వచ్చినవ్ నీవేంది అంటూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కించపరిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ నీ రౌడీయిజం నీ దగ్గర పెట్టుకోవాలని.. ఖబర్దార్.. ఎవరిని పడితే వారిపై పిచ్చి కూతలు కూస్తే నీ అంతు చూస్తామని హెచ్చరించారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని వార్నింగ్ ఇచ్చారు. గురువారం కరీంనగర్లో వెలిచాల రాజేందర్ రావు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి అరికెపూడి గాంధీకి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేకపోతే, బీఆర్ఎస్ పార్టీ నుంచి పాడిని సస్పెండ్ చేయాలని సూచించారు. చిల్లర మల్లరగా వ్యవహరిస్తున్న పాడి కౌశిక్ ను పార్టీలో ఉంచుకుంటే మరింత నష్టపోవడం ఖాయమని హితవు పలికారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కాలంలో హైదరాబాద్ కు బతకడానికి వచ్చిన వాళ్ళందరూ మన వాళ్లేనని చెప్పిన విషయం మర్చిపోయారా కౌశిక్ అని ప్రశ్నించారు. వారి కాళ్లకు ముల్లు గుచ్చుకుంటే పంటితో తీస్తానని కెసిఆర్ మాట్లాడిన విషయం మర్చిపోయారా కౌశిక్ అని మండిపడ్డారు. అరికెపూడి గాంధీని బతకడానికి వచ్చినవని నీవే స్వతహాగా వాక్యాలు చేశావా లేకుంటే కెసిఆర్ వెనక ఉండి నిన్ను మాట్లాడించారా ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బతకడానికి వచ్చిన వారు ఓట్లు వేస్తేనే హైదరాబాదులో బిఆర్ఎస్ కు సీట్లు వచ్చాయని, అలాంటప్పుడు కించపరిచినట్లు మాట్లాడితే ఇది ఎంత వరకు కరెక్ట్ అని పేర్కొన్నారు. వారు ఓట్లు వెయ్యకపోతే మీ పార్టీకి గుండు సున్న మాత్రమే మిగిలేదని, దగుల్బాజీ మాటలు మాట్లాడడం బంద్ చేయాలని లేకపోతే అంతు చూస్తామని వార్నింగ్ ఇచ్చారు.కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలకు చీరెలు, గాజులు పంపిస్తున్నానని ఫోటోలకు ఫోజులు ఇచ్చిన పాడి కౌశిక్ రెడ్డి మహిళా మణులంటే అంత చులకన భావం ఎందుకని మండిపడ్డారు. సమాజంలో మహిళలకు ఉన్నతమైన గౌరవం ఉందని, అలాంటి వారిని కించపరచడం నీచ సంస్కృతి కాదా .. కౌశిక్ అని ప్రశ్నించారు. మహిళలను కించపరిచిన మీకు వారు బడితే పూజ చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని జాగ్రత్తగా ఉండాలని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఓటమి భయంతో ప్రజలను బ్లాక్ మెయిల్ చేసిన చరిత్ర నీది కాదా అని మండిపడ్డారు. నాకు ఓటు వెయ్యకపోతే మా కుటుంబమంతా కలిసి ఆత్మహత్య చేసుకుంటామని చెప్పి ఎన్నికల్లో సానుభూతి పొందిన నీచునువి నీవు కాదా అని మండిపడ్డారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలే నిన్ను చీదరించుకుంటున్నారని అసలు విషయం వారికి బోధపడిందని పేర్కొన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు నడిపిస్తున్న రాజకీయ పావులో బలి కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. ఇకనైనా చిల్లర మల్లరగా కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలపై మాట్లాడడం బంద్ చేయాలని హెచ్చరించారు. పాడి కౌశిక్ నీ వైఖరి మార్చుకోకపోతే మాత్రం నీ అంతు చూడడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు వార్నింగ్ ఇచ్చారు.

## ఇల్లందకుంటలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**జమ్మికుంట,సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):**
హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అతని అనుచరులు చేసినటువంటి దాడికి వ్యతిరేకంగా శుక్రవారం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతుగా హైదరాబాదుకు వెళ్లే ఇల్లందకుంట మండలంలోని బిఆర్ఎస్ నాయకులను ఇల్లందకుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యూత్ హుజురాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ జెకె మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం యూత్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు... పాడి కౌశిక్ రెడ్డి తన నివాసంలో అరెస్టు చేసినటువంటి పోలీసులు.. ఎమ్మెల్యే గాంధీ ని వందలాది మంది అనుచరులను సుమారు 9 కిలోమీటర్ల మేర ఎస్కార్ట్ సౌకర్యం కల్పించిన పోలీసుల వైఖరిపై ధ్వజమెత్తారు....ఒక ఎమ్మెల్యే ఇంటిపైన దాడి చేయడం దౌర్జన్యం అని ఇంటి కిటికీ లని ఇతర సామాగ్రిని ధ్వంసంచేయడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు.. ఒక ఎమ్మెల్యే ఇంటి పైనే ఇలాంటి దాడులు జరుగుతే సామాన్య ప్రజల విషయం ప్రశ్నార్థకమని అన్నారు.... అసలు తెలంగాణలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా పోయాయని ఆరోపించారు.. ఈ దాడికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ హుజురాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ జవ్వాజి కుమారస్వామి.. బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆలేటి శ్రీరామ్. తాజా మాజీ సర్పంచులు ఎండి రఫీ ఖాన్. పుట్టరాజు. వెంకటస్వామి మరియు దరుగుల రాకేష్.. బూస అశోక్.. జవాజి అనిల్.. టౌన్ కౌశిక్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటిపై దాడి హేయమైన చర్య



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి మీద జరిగిన దాడికి నిరసనగా వీణవంక మండలంలోని చల్లూరు గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీ దిష్టిబొమ్మను స్థానిక టిఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఒక ప్రజా ప్రతినిధి ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని వారు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి తెరలేపిందని వారు మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో చల్లూరు గ్రామ మాజీ ఎంపిటిసి ఎలవేని మల్లయ్య గారు, ఉప సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, జక్కు నారాయణ, వార్డ్ మెంబర్లు దండి తిరుపతి ఆవునూరి జీవన్, ఎలకపల్లి నగేష్ బైరెడ్డి సుభాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పసియుద్దీన్ ఈదునూరి అనిల్, బొంగోని అనిల్ కుమార్,చేన్నవేని నాగరాజు, అజాం, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధికి దూరం



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):**
హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండడం వల్లనే ఆ వ్యాధిని అంతం చేయవచ్చునని, ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వనిత మైత్రి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని విస్ డమ్ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వనిత వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి రావడానికి సెక్స్ ఒకటే ప్రధాన కారణమని దాని నుండి మనం రక్షించుకో గలిగితే ఎయిడ్స్ వ్యాధి వచ్చే అవకాశం లేదని వారు తెలిపారు.హెచ్ఐవి సోకిన వ్యక్తులు అధైర్య పడకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకొని సరియైన మందులు వాడడం ద్వారా ఆ వ్యాధిని పెరగకుండా చూడవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి అనేకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి ఆరోగ్యంతో పాటు మంచి కుటుంబాన్ని ఏర్పరచుకొని ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని దీని ద్వారా మన శరీరంలో ఉన్న రుగ్మతల గురించి తెలుసుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనిత వెల్ఫేర్ సొసైటీ పీఎం రమేష్ సభ్యులు సదానందం (నాయుడమ్మ) అశ్విని సంతోష్ రాజకుమార్ రమాదేవి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్ ):**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య జన్మదిన వేడుకలు కరీంనగర్లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది, కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజ్ శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి కెసిపెద్ది శ్రీధర్ రాజ్ బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ బీసీ సంఘం నగర అధ్యక్షులు నితిన్ లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు ఆది మల్లేశం మాట్లాడుతూ, బీసీల సంఘానికి ఎనలేని సేవలందిస్తున్న పెద్దలు రాజ్యసభ సభ్యులు కృష్ణన్నకి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని పుట్టినరోజు సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మోదీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.పద్మశ్రీ ఇవ్వాలని అలాగే 2019లో బీసీ బిల్లు పెట్టాలని కులగణన చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేసినారు ఆ పిటిషన్కు అనుకూలంగా 2024లో కులగణన చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేయడమైనది ఈ విజయ వెనుక బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు అందరూ వారి, వారి మండలాలలో జిల్లా జిల్లాల వారీగా ఆర్ కృష్ణన్న కి ఎర్ర సత్తన్న కి పాలాభిషేకం చేయవలసిందిగా బీసీల పక్షాన కోరుచున్నాను,ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా వాళ్లకు బీసీ వందనాలు తెలియజేస్తున్నని ఆది మల్లేశం తెలిపారు.

## ఘనంగా ఎంపీ ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్ )
బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ చౌక్ లో బీసీ సంఘం నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసిపెద్ది శ్రీధర్ రాజ్,బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గత ఐదు దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న మహోన్నత వ్యక్తి అని సంక్షేమ హాస్టళ్ల ఆద్యుడు , విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ గురుకుల పాఠశాల ఇలా ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించినటువంటి విజయాలు. రాబోయే రోజులలో బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ముందుకెళ్తున్న ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీలంతా కలిసి రావాలని ఈ సందర్భంగా కోరారు. పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఇంకా మున్ముందు కొట్లాడే శక్తిని ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుకుంటూ, బీసీలకు రావాల్సినటువంటి వాటాలను కొట్లాడి గుంజు కోవాల్సినటువంటి అవసరం ఉందన్నారు. రాబోయే రోజులలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసి బీసీ రాజ్యాధికారం సాధించే దిశగా ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీల్లో చైతన్యం తీసుకువచ్చే దిశగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. బీసీ సంఘం నాయకులు నితిన్ కుమార్, లింగంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంగెలలో కుంకుమ పూజ

**జగిత్యాల, సెప్టెంబర్ 13 ( నినాదం న్యూస్):**



మంగేళ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలోని గోల్డెన్ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం 7వ రోజు బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడి ప్రధాన ఆచార్యులు శ్రీ సంతోషాచార్యులు దళిత కుటుంబాల మాతల చేత కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమంలో మాతలు, బీజేపీ యువ నాయకులు నారపాక అశోక్ – దివ్య దంపతులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం సభ్యులు నారపాక శంకరయ్య, నారపాక లక్మన్, మోతే సుధాకర్, పడిగేల నవీన్, దాసరి విష్ణు, నారపాక రాజు, పడిగేలా మల్లేష్, నారపాక సతీష్, పడిగెల రాజేందర్, రమేష్, చందాల మల్లేష్, రేగుంట శ్రీనివాస్, మోతే విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మనాయకలో ఘనంగా కుంకుమ పూజలు



**జగిత్యాల, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) :**
జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో వెలమ సంక్షేమ మండలి మహిళలు పాల్గొని కుంకుమ పూజ నిర్వహించారు. జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించగా, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అనేకమంది భక్తులు వెలమ సంక్షేమ మండలి కుటుంబ సమేతంగా వినాయకుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా అధ్యక్షులు యాచమనేని వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేణుగోపాలరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు

### -జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



**జగిత్యాల, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):**
గణేష్ నిమజ్జనోత్సవానికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పీలు, సి.ఐ లతో శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనోత్సవం ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్ అదికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు.నిమజ్జనోత్సవం సందర్భంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. నిమజ్జననకి డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేయాలని అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని సూచించారు. శాంతి పూర్వకమైన వాతావరణంలో వినాయకుని నిమార్జనం జరగాలని దానికి ప్రజలు కూడా సహాయ సహకారాలు అందిచాలని ఎస్పీ కోరారు.ఈ యొక్క సమావేశం లో డిఎస్పీలు రఘుచంధర్, ఉమా మహేశ్వర రావు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,అరఫ్ అలీ ఖాన్,లక్ష్మీనారాయణ,సి.ఐ లు వేణుగోపాల్,రవి, కృష్ణ రెడ్డి,సురేష్, నిరంజన్ రెడ్డి, పాల్గొన్నారు.

## అంజీర్‌లను ఇలా తీసుకుంటే
## ఒంట్లో షుగర్? దెబ్బకు నార్మల్..?!



రోజూ రెండు అంజీర్? పండ్ల తినడం వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుందని అంటున్నారు. దీంతో పాటు అంజీర్?లను తీసుకోవడం వల్ల గుండె సమస్యలు, క్యాన్సర్ లాంటి రోగాలు రాకుండా కాపాడుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.డయాబెటిక్ బాధితులు అంజీర్ పండ్లను తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు అంటున్నారు. అంజీర్ పండ్లలో పొటాషియం పోషకాలు ఎక్కువగా ఉంటాయని.. ఇందులో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.అంజీర్ పండ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటు స్థాయిలను సరిగ్గా ఉంచేలా సహాయపడతాయని వైద్యులు చెబుతున్నారు. అత్తి పండ్లను తినడం వల్ల శరీరంలో పెరిగిన ట్రైగ్లిజరైడ్ స్థాయిలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. కరోనరీ ధమనుల్లో అడ్డంకులను నివారిస్తుందని.. ఫలితంగా గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు.ప్రతిరోజూ పరగడపున అంజీర్ పండ్లను తినడం వల్ల హార్మోన్ల అసమతుల్యత సమస్య తొలగిపోతుందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఉన్న మహిళలు, రుతుక్రమ సమస్యలతో బాధపడే అమ్మాయిలు హార్మోన్ల అసమతుల్యత సమస్యల బారిన పడుతూ ఉంటారు. వారంతా కచ్చితంగా అంజీర్ పండ్లను తింటే మంచిదని సూచిస్తున్నారు.రెండు అంజీర్లను రాత్రి నిద్రపోయే ముందు నీటిలో నానబెట్టాలి. వీలైతే వాటిలో బాదం, వాల్ నట్స్ కూడా వేసి నానబెట్టుకోవాలి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల పుష్కలమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.అంజీర్ పండ్లతో మలబద్ధకం సమస్యకు చెక్ పెట్టవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్యతో బాధపడేవారు రోజూ పరగడుపునే నానబెట్టిన రెండు అంజీర్ పండ్లను తినాలని సూచిస్తున్నారు. ఇవి ప్రేగు కదలికలను సరిచేసి.. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తాయని వివరిస్తున్నారు. అలాగే, పొట్ట ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని అంటున్నారు.





# సర్వేంద్రియానాం...
# నయనం ప్రధానం

## కంటి ఆరోగ్యానికి అద్భుతమైన ఫుడ్స్..

సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అన్నారు మన పూర్వీకులు.. కళ్లు చాలా విలువైనవి.. వాటిని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో ఎక్కువ సమయం స్క్రీన్ ముందు గడిపేస్తున్నారు.కంటి చూపు ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్ ఎ తీసుకోవడం అవసరం. ఈ పోషకం కంటి రెటీనాను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా రేచీకటి, అంధత్వం, పొడిబారడం వంటి దృష్టి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కంటి చూపును మెరుగ్గా ఉంచుకోవడంలో సహాయపడే 5 విటమిన్ ఎ ఆధారిత ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

**క్యారెట్లు:** క్యారెట్లలో మన కళ్లను కపాడుతాయి.. క్యారెట్లలో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది.



క్యారెట్‌లను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. కంటి సంబంధిత వ్యాధుల భయం తగ్గుతుంది.

**బీట్‌రూట్:** బీట్‌రూట్ లలో బీటా



కెరోటిన్ కూడా పుష్కలంగా ఉంటుంది. కంటికి అద్భుతమైన ఆహార పదార్థం. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా ఇతర శరీర విధులకు కూడా మేలు చేస్తాయి.

**గుడ్డు:** గుడ్డు పచ్చసొనలో విటమిన్ ఎ,



ఇతర పోషకాలు ఉన్నాయి. ఇవి కంటి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. గుడ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి కండరాలు బలపడతాయి.. ఇంకా కంటి చూపు మెరుగుపడుతుంది.

**ఆకుకూరలు:** పచ్చి ఆకు కూరలలో



బచ్చలికూర విటమిన్ ఎకి మంచి మూలం. ఇందులో ల్యూటిన్, జియాక్సంతిన్ అనే సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి హానికరమైన కిరణాల నుంచి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి. ఇంకా కంటిశుక్లం వంటి సమస్యలను నివారిస్తాయి.

**చేపలు:** సాల్మన్ చేపలో విటమిన్ ఎ,



ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కళ్లు పొడిబారడం, ఇతర సమస్యలను తొలగించడంలో సహాయపడతాయి. ఇది కళ్ళకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీర్ఘకాలం పాటు మంచి దృష్టిని నిర్వహించడానికి సహాయపడుతుంది.

## వృద్ధులు ఆయుష్మాన్ కార్డును ఎలా పొందాలి

కేంద్ర ప్రభుత్వం ప్రకారం, వృద్ధులు ఆయుష్మాన్ కార్డు కోసం ఏ కార్యాలయాన్ని సందర్శించాల్సిన అవసరం లేదు. కొన్ని ముఖ్యమైన పేపర్లు మాత్రమే అవసరమవుతాయి. మొబైల్ యాప్ ద్వారానే ఆయుష్మాన్ కార్డు పొందవచ్చు. దీనికి సంబంధించి ప్రభుత్వం వారం రోజుల్లో ఉత్తర్వులు కూడా జారీ చేయనుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కూడా ప్రచారం చేపట్టింది. ఆధార్ కార్డు సహాయంతో, వృద్ధులు మొబైల్ యాప్ ద్వారా తయారు చేసిన ఆయుష్మాన్ కార్డును పొందగలుగుతారు. ఈ కార్డును పొందిన తరువాత, ఏ ఆసుపత్రిలో నైనా అనేక తీవ్రమైన వ్యాధులకు ఉచిత చికిత్స పొందగలుగుతారు. ఇప్పటి వరకు, ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌పై ప్రభుత్వ గణాంకాలు జూన్ 30, 2024 వరకు దేశంలోని 34.7 కోట్ల మంది ప్రజలు ఆయుష్మాన్ కార్డులను పొందారు.ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌లో ఎవరైనా వృద్ధులు ఉంటే, ఇప్పుడు వృద్ధుల కోసం ప్రత్యేకంగా కొత్త కార్డును తయారు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇందుకోసం కొత్తగా రిజిస్ట్రేషన్ కూడా చేయాల్సి ఉంటుంది. కార్డు తయారు చేసిన తర్వాత వృద్ధులు ఏ ఆసుపత్రిలోనైనా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స పొందే అవకాశం ఉంటుంది.

## అవని

### రాత్రిపూట ఇలాంటి
### లక్షణాలు కనిపిస్తున్నాయా..?



కాలేయం మన శరీరంలో ఒక ముఖ్యమైన అవయవం.. ఇది చాలా ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది శరీరంలోని మురికిని తొలగిస్తుంది. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.ఇంకా రక్త కణాల నిర్మాణంలో కూడా పాత్ర పోషిస్తుంది. కానీ నేటికాలంలో చెడు జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల అనేక రకాల లివర్ వ్యాధులు రావచ్చు.. ఈ వ్యాధుల లక్షణాలు అన్ని సమయాల్లో కనిపిస్తాయి.. అయితే.. కొన్ని లక్షణాలు రాత్రిపూట కూడా కనిపిస్తాయి. మీరు ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే, అది కాలేయానికి, ఆరోగ్యానికి ప్రమాదకరం. లివర్ డ్యామేజ్ కు సంబంధించి రాత్రిపూట కనిపించే 5 సంకేతాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తరచుగా మేల్కొనడం:** మీరు రాత్రిపూట పదేపదే మేల్కొంటే, అది కాలేయం దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. కాలేయం దెబ్బతినడం వల్ల నిద్ర సంబంధిత సమస్యలు తలెత్తుతాయి.

రాత్రిపూట శరీరంలో దురద: రాత్రిపూట శరీరంలో దురద రావడం కూడా కాలేయం దెబ్బతినడానికి సంకేతం. కాలేయం సరిగా పనిచేయనప్పుడు, ఇలాంటి పైత్య స్థాయిలు పెరుగుతాయి. ఇది చర్మంలో దురదను కలిగిస్తుంది.

**శరీర భాగాల్లో వాపు:** కాలేయం దెబ్బతినడం వల్ల పాదాలు, చీలమండలలో వాపు కనిపిస్తుంది. ఈ వాపు రాత్రిపూట ప్రత్యేకంగా కనిపిస్తుంది.

**వికారం - వాంతులు:** మీకు రాత్రిపూట వికారం, వాంతులు వంటి సమస్యలు ఉంటే, అది కాలేయం దెబ్బతినడానికి సంకేతం.

మూత్రం పసుపు రంగు: కాలేయం దెబ్బతినడం వల్ల మూత్రం పసుపు రంగులోకి మారవచ్చు. కాలేయం ఉత్పత్తి చేసే బిలిరుబిన్ అనే పదార్థం పెరగడం వల్ల ఇది వస్తుంది. ఈ లక్షణాలను ఎందుకు నిర్లక్ష్యం చేయకూడదు? ఈ లక్షణాలు తరచుగా ఇతర వ్యాధుల లక్షణాల మాదిరిగానే ఉంటాయి. కాబట్టి వాటిని అస్సలూ విస్మరించకండి.. ఈ లక్షణాలు నిరంతరం కనిపిస్తే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. కాలేయ వ్యాధులను ముందుగానే గుర్తిస్తే, వాటికి చికిత్స చేయడం సులభం అవుతుంది. కాలేయ వ్యాధులకు కారణాలు ఏమిటి?: 1. అతిగా మద్యం సేవించడం, 2. వైరల్ హెపటైటిస్, 3. ఊబకాయం, 4. మధుమేహం, 5. అధిక రక్తపోటు, 6. కొన్ని ఔషధాల ప్రతికూలతలు కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలి?: 1. సమతుల్య ఆహారం తీసుకోండి, 2. ఆల్కహాల్ తీసుకోవడం తగ్గించండి, 3. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి, 4. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి, 5. ఒత్తిడిని నివారించండి.

## మార్కెట్

### జాబ్ పోయిందని
### ఉసూరుమంటూ కూర్చోలేదు
### ఏకంగా రూ. 249కోట్లతో..

ఉద్యోగం అనేది జీవితానికి అవసరం. కానీ ఉద్యోగమే జీవితం కాదు. ఈ విషయాన్ని గ్రహించిన వారు జీవితంలో ఉన్నత స్థానానికి ఎదుగుతారు. ఇది మేం చెబుతున్న విషయం కాదు.అనేక మంది నిపుణులు వివరిస్తున్న సత్యం. చాలా మంది చేస్తున్న ఉద్యోగం హఠాత్తుగా ఊడిపోగానే అంతా అయిపోయిందనే భావనలోకి వెళ్తారు. త్వరితగతిన మరో ఉద్యోగం కోసం వెతుకులాట ప్రారంభిస్తారు. కానీ చాలా తక్కువ మంది మాత్రమే ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు సృష్టించాలని తాపత్రయపడతారు. వారే సొంతగా వ్యాపారాన్ని ప్రారంభించాలని ఆలోచిస్తారు. అలాంటి ఓ ఐఐటీ గ్రాడ్యుయేట్ మీకు ఈ రోజు పరిచయం చేయబోతున్నాం. చాలా మంది ఐఐటీ గ్రాడ్యుయేట్లు ఇటీవల సొంతంగా కంపెనీలు ప్రారంభిస్తున్నారు. అయితే మేం చెప్పబోయే ఈ వ్యక్తి.. ప్రపంచ కుబేరుడు, వ్యాపార దిగ్గజం అయిన ఎలాన్ మస్క్ కు చెందిన ఎక్స్(ట్విట్టర్) మాజీ ఉద్యోగి. మన దేశీయ నేపథ్యం కలిగిన టెకీ అతను. తాను ఉద్యోగం నుంచి బయటకొచ్చే సమయానికి నెలకు రూ. 100 కోట్లు అతని శాలరీ.

# ఖాతాదారులకు ఆ బ్యాంక్ గుడ్‌న్యూస్

### ఎఫ్‌డీలపై అదిరే వడ్డీ ఆఫర్

భారతదేశంలో బ్యాంకులు పెట్టుబడి దారులను ఆకర్షించడానికి ఇటీవల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై ప్రత్యేక వడ్డీను ఆఫర్ చేస్తున్నాయి. భారతదేశంలో చాలా ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతూ ఉంటారు.అయితే పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ఇటీవల కాలంలో ఎఫ్‌డీల్లో పెట్టుబడులు తగ్గాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిపాజిట్లను ఆకర్షించడానికి బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్మలా సీతారామన్ సూచనల మేరకు బ్యాంకులు కూడా ఎఫ్‌డీల్లో పెట్టుబడులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. రూ. 3 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం ప్రముఖ బ్యాంక్ ఇండస్‌ఇండ్ బ్యాంక్ వడ్డీ రేట్లను పెంచింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం సవరించిన రేట్లు సెప్టెంబర్ 7, 2024 నుండి అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇండస్ ఇండ్ బ్యాంక్ ఎంత మేర వడ్డీ రేట్లను పెంచిందో? ఓ సారి తెలుసుకుందాం.



ఇండస్ ఇండ్ బ్యాంక్ ఇప్పుడు 3.50 శాతం నుంచి 7.00 శాతం మధ్య వడ్డీని అందిస్తుంది. ఏడు రోజుల నుంచి 61 నెలల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచారు. ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రస్తుతం 1 సంవత్సరం 4 నెలల నుంచి 1 సంవత్సరం 6 నెలల లోపు వ్యవధిపై గరిష్ఠంగా 7.99 శాతం రాబడిని అందిస్తోంది. 7 నుండి 30 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంక్ 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 31 నుంచి 45 రోజుల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 3.75 శాతం వడ్డీ రేటును ఇస్తోంది. ప్రస్తుతం ఇండస్‌ఇండ్ బ్యాంక్ 121 రోజుల నుంచి 180 రోజుల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 5 శాతం, 46 రోజుల నుంచి 120 రోజుల వ్యవధి కలిగిన వాటిపై 4.75 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 181 రోజుల నుంచి 210 రోజుల వరకు మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు 5.85 శాతం కాగా, 211 రోజుల నుంచి 269 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీ రేట్లు 6.10 శాతంగా ఉంది.

270 రోజుల నుంచి 354 రోజుల వరకు మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంక్ 6.35 శాతం వడ్డీ రేటును ఇస్తోంది. 355 రోజుల నుంచి 364 రోజుల వరకు 6.50 శాతం వడ్డీ రేటును చెల్లిస్తుంది. ఒక సంవత్సరం నుంచి 1 సంవత్సరం 4 నెలలు వరకు చేసిన డిపాజిట్లపై 7.75 శాతం చొప్పున వడ్డీని చెల్లిస్తుంది. ఒక సంవత్సరం 4 నెలల నుంచి 1 సంవత్సరం 6 నెలల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇండస్‌ఇండ్ బ్యాంక్ వడ్డీ రేటును 7.75 శాతం నుంచి 7.99 శాతానికి పెంచింది. 1 సంవత్సరం 6 నెలల నుండి 2 సంవత్సరాల వరకు మెచ్యూర్ అయ్యే వాటిపై వడ్డీ రేటును 7.75 శాతాన్ని మార్చకుండా ఉంచింది. ఇండస్‌ఇండ్ బ్యాంక్ 2 సంవత్సరాల నుండి 61 నెలల కంటే తక్కువ కాలానికి మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 7.25 శాతానికి వడ్డీ రేటు కొనసాగుతుంది. అలాగే 61 నెలల నుంచి అంతకంటే ఎక్కువ కాలవ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 7.00 శాతం వడ్డీ రేటుగా నిర్ణయించారు. ఇండస్ ట్యాక్స్ సేవర్ స్కీమ్‌లో అయితే మాత్రం సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.75శాతం రేటును అందిస్తున్నారు.

### బైక్ లవర్స్‌కు క్రేజీ అప్ డేట్..
## సరికొత్త అపాచీ
## లాంచింగ్‌కు ముహూర్తం ఫిక్స్

టీవీఎస్ నుంచి మన మార్కెట్లో అందుబాటులో ఉన్న బైక్ లలో స్పోర్టీ లుక్లో ఉండే అపాచీకి మంచి ఫ్యాన్ బేస్ ఉంది. అపాచీ ఆర్టీఆర్ మోడల్ అత్యధికంగా అమ్ముడవుతోంది.అదే సమయంలో టీవీఎస్ అపాచీ ఆర్ఆర్ 310కి కూడా మంచి డిమాండే ఉంది. 2018లో మార్కెట్లోకి వచ్చిన ఈ బస్ 400సీసీ బైక్ స్పోర్ట్స్ విభాగంలో తన స్థానాన్ని నిలబెట్టుకుటూ వస్తోంది. ప్రస్తుతం ఈ బైక్ కు మార్కెట్లో గట్టి పోటీ ఎదురవుతోంది. ముఖ్యంగా కేటీఎం ఆర్సీ 390 సవాలు విసురుతోంది. ఈ క్రమంలో టీవీఎస్ తన ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోంది. అందుకోసం అపాచీ ఆర్ఆర్ 310 స్పోర్ట్స్ బైక్ కి పలు అప్ గ్రేడ్లు చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త ఆర్ఆర్310లో డిజైన్ తో పాటు స్టైలింగ్, కొన్ని అత్యాధునిక ఫీచర్లు జోడించినట్లు చెబుతున్నారు. అన్ని కుదిరితే ఈ టీవీఎస్ అపాచీ ఆర్ఆర్310 అప్ గ్రేడెడ్ మోడల్ 2024 సెప్టెంబర్ 16న మార్కెట్లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఈ కొత్త మోడల్లో కొత్తగా వస్తున్న అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**అపాచీ ఆర్ఆర్310లో కొత్తగా ఏముందంటే..**

ప్రస్తుత పరీక్షల దశలో ఉన్న ఈ కొత్త అపాచీ స్పోర్ట్స్ బైక్ లో అనేక అప్ గ్రేడ్లు ఉన్నాయని చెబుతున్నారు. డిజైన్ పరంగా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. సైడ్ ఫెయిరింగ్లపై ఏరోడైనమిక్ వింగ్లెట్లను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. ఇది సాధారణంగా అధిక- పనితీరు గల మోటార్ సైకిళ్లలో కనిపించే డిజైన్. అదనంగా, కొత్త కలర్ స్కీమ్స్, గ్రాఫిక్స్ పరిచయం చేయబడే అవకాశం ఉంది. అలాగే అపాచీ ఆర్టీఆర్ 310లో ఇప్పటికే ఉన్న బై-డైరెక్షనల్ క్విక్ షిఫ్టర్, క్రూయిజ్ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, కార్నరింగ్ ఏబీఎస్ వంటి ఫీచర్లు ఆర్ఆర్ 310 మోడల్లో కూడా ఉంటాయని అంచనా.

# ఈవీ బ్యాటరీ రంగంలోకి రిలయన్స్ ఎంట్రీ

ఆసియాలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని అత్యంత ఆశాజనకమైన రంగాల్లో ఒకటిగా ఉన్న ఈవీ బ్యాటరీల రంగంలో అడుగుపెట్టనున్నారు. ఈ రంగంలో రిలయన్స్ ఎంట్రీతో కీలక మార్పులు సాధ్యమవుతాయని నిపుణులు చెబుతున్నరు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ప్రొడెక్టివ్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద గణనీయమైన 10 జీడబ్ల్యూహెచ్ అడ్వాన్స్‌డ్ సెల్ కెమిస్ట్రీ (ఏసీసీ) బ్యాటరీ స్టోరేజ్ ప్లాంట్‌ను పొందింది. క్వాలిటీ అండ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ మెకానిజంపై ఆధారపడిన ఈ నిర్ణయం అభివృద్ధి చెందుతున్న ఈవీ మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. ప్రభుత్వ పీఎల్ఐ పథకం రూ.3,620 కోట్ల ప్రయోజనాన్ని అందిస్తుంది. భారతదేశంలో ఈవీ బ్యాటరీ మార్కెట్ 2023లో సుమారుగా రూ. 49,000 కోట్లు విలువను కలిగి ఉంది. 2028 నాటికి దాదాపు రెట్టింపుగా రూ. 81,000 కోట్లకు చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈవీ బ్యాటరీల రంగంలో రిలయన్స్ ఎంట్రీ గురించి వివరాలను తెలుసుకుందాం.రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రంగంలో తన ఉనికిని పెంపొందించుకోవడం మరియు స్థిరమైన రవాణా వైపు పరివర్తనకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఏసీసీ మాన్యుఫ్యాక్చరింగ్ పీఎల్ఐ స్కీమ్ కోసం గ్లోబల్ టెండర్‌ను జారీ చేసింది. ఏడు కంపెనీలు అవకాశం కోసం పోటీ పడుతున్నాయి. బిడ్డర్లలో ఏసీఎంఈ క్లీన్‌టెక్ సొల్యూషన్స్, అమర్‌రాజా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్, జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ స్కీమ్‌లో పోటీపడు తున్నాయి. భారత ప్రభుత్వం



యొక్క సీపీ పోర్టల్ ద్వారా నిర్వహించిన వేలం ప్రక్రియలో సాంకేతిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన వివరణా త్మక పరిశీలన ఉంటుంది. రిలయ న్స్‌కు సంబంధించిన ప్రతిపాదన 10 జీడబ్ల్యూహెచ్ ఏసీసీ సామర్థ్యాన్ని సురక్షితమైన దాని సాంకేతిక, ఆర్థిక స్కోర్‌ల ఆధారంగా అత్యధిక ర్యాంక్‌ని పొందింది. ఈ టెండర్ ప్రక్రియ పోటీ స్వభావాన్ని ఎత్తిచూపుతూ మిగిలిన కంపెనీలను వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచారు. ఈవీ బ్యాటరీల తయారీ రంగంలోకి ముఖేష్ అంబానీ ప్రవేశం పోటీని తీవ్రతరం చేయడానికి, మార్కెట్‌లో ఆవిష్కరణలను పెంచడానికి సిద్ధంగా ఉంటాయి. రిలయన్స్ గణనీయమైన పెట్టుబడి, అధునాతన సాంకేతిక సామర్థ్యాలు భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధి, స్వీకరణను వేగవంతం చేస్తాయని భావిస్తున్నారు. విభిన్న పారిశ్రామిక రంగాలలో అగ్రగామిగా ఉన్న రిలయన్స్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

### ఎలక్ట్రిక్ వాహనాలను
# ప్రోత్సహించేందుకు కేంద్రం నయా పాలసీ

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పై పలు రాయితీలను అందిస్తున్నారు.ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి సహాయక పర్యావరణ వ్యవస్థ మెరుగుపర్చేందుకు పీఎం ఈ ఎలక్ట్రిక్ డ్రైవ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటిదాకా భారతదేశంలో అందుబాటులో ఉన్న ఫేమ్ స్కీమ్ గడువు ఈ ఏడాది మార్చితో ముగిసింది. పీఎం ఈ డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కులతో పాటు ఎలక్ట్రిక్ అంబులెన్స్‌ల కొనుగోలుపై రాయితీలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మొత్తం 10,900 కోట్లను కేటాయించింది. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ- బస్ సేవా-చెల్లింపు భద్రతా మెకానిజం పథకాన్ని కూడా ప్రవేశ పెట్టింది. ఇది 33,435 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ వ్యయంతో 2028-29 వరకు భారతదేశం అంతటా 38,000 కంటే



ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులను విడుదల చేయాలనే లక్ష్యంతో ఉంది. కొత్తగా ప్రవేశ పెట్టిన పీఎం ఈ-డ్రైవ్ గురించి వివరాలను తెలుసుకుందాం.పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10,900 కోట్లు కేటాయించింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఐ) కింద పీఎం ఈ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఈవీలను ప్రోత్సహించడానికి రూ.33,679 కోట్ల విలువైన రాయితీలు లేదా డిమాండ్ ప్రోత్సాహకాలను అందిస్తుంది. పీఎం ఈ-డ్రైవ్ ఎలక్ట్రిక్ కార్లు లేదా హైబ్రిడ్ కార్లకు ప్రోత్సాహకాలు అందించ డానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. అంటే పీఎం ఈ -డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు. అయితే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం పీఎం ఈ-డ్రైవ్ పథకం 24.79 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 3.16 లక్షల ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, 14,028 ఎలక్ట్రిక్ బస్సులకు మద్దతు ఇస్తుంది. ఈవీలకు సబ్సిడీలు, డిమాండ్ ప్రోత్సాహకాలను అందించడంతో పాటు పీఎం ఈ-డ్రైవ్ భారతదేశం అంతటా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సౌకర్యాల అభివృద్ధి చేయడం కూడా కూడా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం దేశవ్యాప్తంగా 88,500 ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సైట్లకు మద్దతు ఇస్తుంది. పీఎం ఈ -డ్రైవ్ ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్ల కోసం 22,100 ఫాస్ట్ ఛార్జర్లను, ఎలక్ట్రిక్ బస్సులకు 1,800 ఫాస్ట్ ఛార్జర్లను, ఎలక్ట్రిక్ టూ-వీలర్స్, త్రీ-వీలర్లకు 48,400 ఫాస్ట్ ఛార్జర్లను 32,000 కోట్ల బడ్జెట్‌తో ఇన్‌స్టాల్ చేయడానికి ప్రతిపాదించింది.

# వైద్యుల రక్షణకు కఠిన చట్టాలు తేవాలి

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పగడాల కాళీ ప్రసాద్ రావు
- డాక్టర్ పై దాడికి నిరసనగా పెద్దపల్లిలో ర్యాలీ






**పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** వైద్యుల రక్షణకు ప్రభుత్వం కఠిన చట్టాలు తేవాలని ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పగడాల కాళీ ప్రసాద్ రావు కోరారు. పెద్దపల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి ఏడేళ్ల పాప మృతి చెందిందనే కారణంతో ఆమె బంధువులు ప్రైవేట్ ఆస్పత్రి తో పాటు వైద్యుడు రాజేశ్ పై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన నిరసిస్తూ ఐఎంఏ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో ప్రభుత్వ కళాశాల మైదానం నుండి కమాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ పెద్దపల్లిలో పిల్లల వైద్యుడు రాజేశ్ పై కొందరు దుండగులు కత్తులతో దాడి చేయడాన్ని ఖండించారు. ఇటీవల మెట్పల్లి లోను ఓ డాక్టర్ పై దుండగులు పెట్రోలు పోయడానికి ప్రయత్నించారని గుర్తు చేశారు. ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. వైద్యులు ప్రాణం పోసే వాళ్లే కానీ తీసేవారు కాదన్నారు. కొన్ని సందర్భాల్లో అనుకోని విధంగా రోగుల ప్రాణాలు పోతుంటాయని, ఆ సమయంలో డాక్టర్లుగా తాము బాధపడతామన్నారు. కానీ మాపై కత్తులు కటారులతో దాడులు చేస్తామంటే ఊరుకోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇక్కడికి 500 మంది డాక్టర్లు నిరసన తెలిపేందుకు వచ్చారన్నారు డాక్టర్లు దేవుళ్లు కారని, అదృశ్యశక్తులేమీ లేవన్నారు. అనుకోకుండా జరిగే దురదృష్ట కరమైన సంఘటనలను ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనుకోని సంఘటనలలో రోగులు ప్రాణాలు కోల్పోయినప్పుడు బంధువుల బాధ ఎలా ఉంటుందో తాము అర్థం చేసుకోగలమన్నారు. పెద్దపల్లి మెట్పల్లి లాంటి సంఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా స్టెత్ డౌన్ పేరుతో ఆందోళన చేస్తామన్నారు. ఎక్కడ దాకా వెళ్లేందుకైనా సిద్ధమన్నారు. మెట్పల్లి సంఘటనలో తాము ఉదాసీనంగా వ్యవహరించినందుకే పెద్దపల్లి సంఘటన జరిగిందన్నారు. ఒకవేళ డాక్టర్లు తప్పు చేస్తే శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయని అన్నారు. తాము ప్రాణాలు కాపాడే వైద్యులమని, ఎవరికీ వ్యతిరేకం కాదని కాళీ ప్రసాద రావు అన్నారు. కఠిన చట్టాలు తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లిలోని సిద్ధార్థ హాస్పిటల్ డాక్టర్ కొక్కుల రాజేష్ ను చంపే ఉద్దేశంతో కత్తితో దాడిచేసిన ఎం.డి.ఖదీర్ హుస్సేన్ ను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై లక్ష్మణరావు తెలిపారు. పెద్దపల్లి చింతల వాడకు చెందిన ఖదీర్ హుస్సేన్ పండ్ల వ్యాపారం చేస్తూ జీవిస్తాడని తెలిపారు. అతని ఏడు నెలల చిన్న కూతురైన అబీహ ఈనెల 8న అనారోగ్యానికి గురవగా సిద్ధార్థ ఆసుపత్రిలో చేర్పించి, పదో తేదీన డిశ్చార్జ్ అయ్యారు. ఆ తర్వాత తేది 12 న ఉదయం ఆసుపత్రికి ఇంజక్షన్ కోసం రాగా డాక్టర్, నర్సు లు ఇద్దరు అబీహా కు వైద్యం అందించారని తెలిపారు.

పరిస్తితి విషమించగా, మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సూచన మేరకు కరీంనగర్ లోని స్పర్శ ఆసుపత్రికి తరలించగా మధ్యాహ్నం అదే ఆసుపత్రిలో అభిహ మృతిచెందినట్లు తెలిపారు. డాక్టర్,నర్స్ ఇద్దరు నిర్లక్షం గా వైద్యం అందించటం వల్లనే తన కూతురు చనిపోయిందని కోపంతో డాక్టర్ ని చంపాలనే ఉద్దేశ్యంతో ఖదీర్, కత్తి తో డాక్టర్ పై దాడిచేసి గాయపరిచాడని తెలిపారు. నిందితుని వద్ద నుండి కత్తిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

## క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాల సాధన

### -రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్




**మంథని టౌన్ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో జీవిస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్ అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన ఫ్రెషర్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ చిన్న వయసులో ఉన్నపుడే ఉన్నత ఆశయాలనుఅలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో ఇంటర్ ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ ఈ కళాశాల స్థాపించి నేటికీ ముప్పై ఏళ్లు గడిచాయన్నారు.విద్యార్థులు చదువే కాకుండా అనేక అంశాల్లో కూడా ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కలశాలలో పని చేసి బదిలీ పై వెళ్లిన సిబ్బంది శ్రీనివాస్, అర్జయ్య, పద్మ లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కొండమిది ఝాన్సీ, పనకంటి శశాంక్, జగన్నాథుల తిరుపతి, రావుల తిరుమల్, మ్యేకల శ్రీదేవి, హనుమండ్ల నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, బొల్లవరం శ్రీధర్ రావు, కొమురయ్య, మానస, దీపరాణి, రజిత, సిబ్బంది కుక్కల రాజయ్య, బియాబ్బని, సుజాత, అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు

### -మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** అక్రమంగా బి ఆర్ ఎస్ నాయకుల ను అరెస్టు చే యడం సిగ్గుచేటు అని మాజీ ఎంపీపీ పొన్నమ నేని బాలాజీ రావు అన్నారు.శుక్రవారం హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై చేసిన దాడిని ఖండిస్తూ హైదరాబాదుకు సిద్ధమైన భారత రాష్ట్ర సమితి మాజీ ఎంపీపీ,మాజీ సర్పం చులను,అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ పీ పోన్నమనేని బాలాజీ రావు మాట్లాడు తూ అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజా పాలన పేరిట నిరంకుశ పాలన కొన సాగిస్తున్నారని ఆరోపించారు.పోలీసుల అ దుపులో మాజీ ఎంపీపీ తో పాటు మాజీ సర్పం చ్లు మోరపల్లి మోహన్ రెడ్డి,కల్వల శ్రావణ్,మా జీ ఎంపిటిసి తిప్పారపు దయాకర్,మైనార్టీ పట్ట ణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్,మూడో వార్డు యూత్ అధ్యక్షుడు మొయిజ్ లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు

### -అభినందించిన ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి




**సుల్తానాబాద్ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** రాష్ట్రస్థాయి జూనియర్స్ బేస్ బాల్ పోటీల్లో పా ల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు సుల్తానా బాద్ అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికైన ట్లు ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు . ఎంపికైన క్రీడాకారులను శుక్రవారం పాఠశాల ఆ వరణలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు క్రీడారంగంలో నిష్ణాతులై న శిక్షకుల ప్రత్యేక శిక్షణ ఇప్పించడంతో విద్యార్థు లు రాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నార ని అన్నారు.గ్రామీణ ప్రాంతమైన సుల్తానాబాద్ నుంచి క్రీడాకారులు వెలుగులోకి రావడం సంతో షకరమన్నారు.ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రం లో జరిగిన ఎంపిక పోటీల్లో సుల్తానాబాద్ ఆల్ఫో ర్స్ పాఠశాలకు చెందిన,పి.అభిషేక్ సన్విత్ కు మార్,కె.సుయాస్,రిత్విక్,ఎస్ ప్రణయ్ కుమార్ ఎంపికయ్యారని తెలిపారు.నేటి నుంచి ఈ నెల 16 వరకు నిర్మల్ పట్టణంలో జరగనున్న జూని యర్స్ బేస్ బాల్ పోటీల్లో ఈ క్రీడాకారులు పా ల్గొంటారని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లో అ ద్వితీయమైన ప్రతిభను కనబరిచి జాతీయ స్థా యి పోటీలకు ఎంపీ కావాలని ఆకాంక్షించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులున్నారు.

## ఆర్ కృష్ణయ్య పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 50 సంవ త్సరాలుగా ఉద్యమమే ఊపిరిగా పోరాటాలు చే స్తూ బీసీల కోసం సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్,స్కాలర్షిప్ కోసం నిత్యం బీసీల అభివృద్ధికి పోరాడే ఉద్యమ సూర్యుడు బీసీ సం క్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ స భ్యులు ఆర్ కృష్ణయ్య,70 వ జన్మదినం సంద ర్భంగా నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసరకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలనిఉద్యమసూర్య డు బీసీల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుర్రం శివ గౌడ్, ఇ ల్లందుల శ్రీనివాస్, వడ్లకొండ శశి వర్ధన్,భోగ శ్రీ కాంత్, భోగ సాయి ,మద్దెల సతీష్ ,ఇల్లందుల అశోక్, తాండ్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఐక్యతతోనే అభివృద్ధి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** ఆర్యవైశ్యులందరూ ఐక్యతతో ఉంటేనే అభివృ ద్ధి సాధించుకోవచ్చని రాష్ట్ర ఆర్యవైశ్య మహా స భ సభ్యులు నగునూరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారం సుల్తానాబాద్ ఆర్యవైశ్య భ వన్ లో నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గాలను ఆయన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వై శ్యులు ఐక్యతతో ఉంటే అన్ని రంగాల్లో అభివృ ద్ధి సాధిస్తారని అన్నారు.అంతకుముందు పూజా రి పారువెల్ల రామ్మూర్తి శర్మ ,అభిషేక్ శర్మలచే ఆ శీర్వాచన కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమం లో నూతనంగా ఎన్నుకోబడిన పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూ ర్తి,అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్,సెక్రెటరీ తొ డుపునూరి రాజేంద్రప్రసాద్,క్యాషియర్ కొముర వెల్లి (కేబి) శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా బాదం వాణి, ప్రధాన కార్యదర్శి గా కొమురవెల్లి చంద్రకళ,క్యాషియర్ గా రామిడి లత,పట్టణ యువజన సంఘం గౌరవఅధ్యక్షు లు గా నాగమల్ల ప్రశాంత్,అధ్యక్షుడిగా మాదురి సందీప్,సెక్రెటరీ చకిలం సురేష్ కుమార్,కోశాధి కారిగా చిట్టి మల్ల వినయ్ కుమార్ తోపాటు కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది.నూతనం గా ఎన్నుకున్న కార్యవర్గాలనుఆర్యవైశ్యులు అం దరూ కలిసి అభినందనలు తెలపడంతో పాటు ఘనంగా సన్మానించారు.అలాగే పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన నలమచు ప్రభాకర్,కోలేటి రమేష్ లను ఘనంగా సన్మానిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి,పెద్దపల్లి జి ల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ సభ్యులుమాదురి ప్రసాద్,శివా లయం చైర్మన్అల్లంకి సత్యనారాయణ,పల్ల కి షన్, గుండా నారాయణ,ముస్త్యాల కిషన్ తోపా టు పలువురు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో నేడు మంత్రుల పర్యటన



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 13( నినాదం న్యూస్):** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్న ప్రభాకర్ శనివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మంత్రుల బృందం పర్యటించే ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం సీపీ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు హాజరై మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. మరోవైపు డిప్యూటీ సీఎం, మంత్రులు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిపి శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఏచూరి ఆశయ సాధనకై ఉద్యమిద్దాం




**బెల్లంపల్లి సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):** ఎంతో ఉన్నత చదువులు చదివి విద్యార్థి దశ నుండే వామపక్ష విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షించబడి,5దశాబ్దాల క్రితం సిపిఎం పార్టీలో చేరి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సీతారాం ఏచూరి అని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు అన్నారు.బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏచూరి సంస్కరణ సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమానాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతు ఆయన సిపిఎం జాతీయ కార్యదర్శిగా 3సార్లు ఎన్నుకోబడి ఈ దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా సోషలిజం,కమ్యూనిజం రావాలని ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేస్తు నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు ప్రజలకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతమైన నాయకుడు అని అన్నారు.కమ్యూనిస్టు మేధావి,సైద్ధాంతికవేత్త,పోరాటాల వెలుగు,ప్రజల మనిషి అని,ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని,ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,సతీష్,ఆకాష్,వేణు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):** భక్తులు వినాయకచవితి పండుగ వేడుకలు,నిమజ్జనోత్సవాలు ఆధ్యాత్మికంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసిపి ఎ రవికుమార్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని18వ వార్డు శంషీర్ నగర్ బస్తి ఎస్ ఎస్ ఎన్ యూత్ వినాయక మండలి ఆహ్వానం మేరకు విగ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నప్రసాదం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎసిపి ని కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతు నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,అదేవిధంగా భక్తి మార్గంలో ముందుగు సాగుతు సనాతన భక్తి మార్గంలో స్వచ్చంద కార్యక్రమాల్లో నిత్యం పాల్గొనాలని సూచించారు.అదేవిధంగా వినాయక నిమజ్జనం ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శోభయాత్రను ప్రశాంత వాతావరణంలో కొనసాగించేందుకు సంబంధిత అధికారులకు సహకరించాలని అన్నారు.వినాయక మండపాల వద్ద శోభ యాత్రలలో డిజే సౌండ్లకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఎలాంటి అనుమతులు లేవని, నిమజ్జన శోభ యాత్రలలో ఎవరైనా మద్యం సేవించి పాల్గొన్నట్లైతే చట్ట పరమైన చర్యలుంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కుంభాల రాజేష్,చిలగాని కుమార్,తడిగొప్పుల శ్యాం శేఖర్,మోగిలి రాకేష్,కోడిపెల్లి భరత్,నారా సంపత్,అరిగెల విలాస్,గడ్డి మహేష్, సాయి, చింటు, శ్రీకర్,అంజి,సాయి కృష్ణ,బాబీ,దాసరి ప్రతాప్,భూపెల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు వేదికలో రైతుల దరఖాస్తులు తీసుకోవాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** ప్రతి రైతు కేంద్రం వద్ద రైతుల వద్ద నుండి రైతు రుణమాఫీ దరఖాస్తులు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు.రైతులు తమ పనులు మానుకొని మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని,రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు రైతులు పెట్టుబడులు పెట్టలేక బ్యాంకుల చుట్టు తిరుగుతు నానా ఇబ్బందులు పడుతున్నారని, కొందరికి రుణమాఫీ రావడంతో మిగతా వారు లబోదిబోమంటున్నారని అన్నారు.అర్హుల పేరిట అందరిని ప్రభుత్వం మోసం చేసిందని,రైతులు,ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై నిరసనలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు జిరాక్స్ సెంటర్ ల చుట్టు తిరుగుతు తమ దరఖాస్తులు రైతు వేదికల లో అందజేస్తున్నారని, రైతు వేదికలలో దరఖాస్తులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**మంథని సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలో బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా శుక్రవారం వేకువ జామున అరెస్టు చేశారు.హైదరాబాద్ లో శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, పాడి కౌశిక్ రెడ్డి మధ్య చోటు చేసుకున్న రాజకీయ ఘటనల నేపథ్యంలో మంథని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు చర్యల్లో భాగంగా మంథని పోలీసులు అరెస్టు చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, కౌన్సిలర్లు ఆరెల్లి కుమార్, కాయితీ సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, నాయకులు పోలు కనకరాజు, ఆసిఫ్ ఖాన్ ల ఇంటికి వెళ్లి మంథని పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత అరెస్టు చేసిన వారిని వదిలివేశారు.

## 16న నాగపూర్ ..సికింద్రాబాద్ వందే భారత్ రైలు ప్రారంభోత్సవం



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో మరో వందే భారత్ రైలు ప్రారంభానికి శ్రీకారం చుట్టింది .ఈ నెల 16వ తేదీన ప్రధానమంత్రి నరేందర్ మోడీ వర్చువల్ ద్వారా నాగపూర్ సికింద్రాబాద్ మధ్య వందే భారత్ రైలును ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు .సికింద్రాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ రైలు కాజీపేట ,రామగుండం ,బల్లార్షా ,సేవాగ్రం, నాగపూర్ రైల్వే స్టేషన్ లో ఈ రైలు నిలుపుదల చేయనున్నారు .ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు .


**కాగజ్ నగర్ లో ఆపాలి ..**

నాగపూర్ సికింద్రాబాద్ మధ్య నడిచే వందే భారత రైలును పారిశ్రామిక ప్రాంతమైన కాగజ్ నగర్ లో నిలుపుదల చేయాలని ఈనెల 12వ తేదీన ఆదిలాబాద్ ఎంపీ నగేష్ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సికింద్రాబాద్లోని రైలు నిలయంలో రైల్వే జీఎం అరుణ్ కలిసి వినతిపత్రం సమర్పించారు .సానుకూలంగా స్పందించిన జిఎం త్వరలోనే ఆ రైలును కాగజ్నగర్ లో హాల్టి చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఎంపీ విలేకరులకు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సిర్పూర్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల విద్యుత్ కేంద్రంలో శనివారం ఉదయం విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్కో ఏ ఈ రవీందర్ తెలిపారు. కౌటాల ఉప విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తులు మరియు మెయింటినెన్స్ వర్క్ చేయబడుతుందని తెలిపారు. చీపురుద్దుబ్బ ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ వర్క్ చేయబడుతుందని, ఉదయం 10.00 గంటల నుండి ఉదయం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కౌటాల మండలంలోని కౌటాల, తలోడి, చీపురుదుబ్బ, బోధన్ పల్లి, ముత్యంపేట్ గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందు అరెస్టులు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులను వన్ టౌన్ పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.హైదరాబాద్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడి,బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని హరీష్ రావు పిలుపు మేరకు బిఆర్ఎస్ యూత్ నాయకులు సబ్బని అరుణ్ కుమార్,తదితరులను హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

# గండిపడి పొలం నీట మునిగే...

- వరద ఉధృతికి కోతకు గురైన మట్టి దారి
- రైతులు పంట పొలాలకు నడిచేందుకు వీలు లేకపాయే
- పట్టించుకోని అధికారులు...



**కోదాడ(అనంతగిరి), సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. దీంతో అనంతగిరి మండల వ్యాప్తంగా భారీ స్థాయిలో పంట నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో చెరువు వరద ఉధృతికి పొలాలు నీట మునిగాయి. చెరువు పక్కనే పొలాలకు వెళ్లే రహదారి సైతం పూర్తిగా కోతకు గురైంది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సుమారు 1000 ఎకరాలపై రైతులు ఈ రహదారిని వినియోగిస్తూ ఉండే వారు. కేవలం కాలినడకన మాత్రమే వెళ్లవలసిన రావడం ఎటువంటి వాహనాల రాకపోకలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పది రోజులు గడిచినప్పటికీ కూడా అధికారులు కన్నెత్తి చూడలేదని మహిళ రైతు చిత్తలూరి పార్వతమ్మ ఆరోపించారు. వరద ఉధృతికి రహదారి గండిపడి రహదారి వెంట ఉన్న పొలం సుమారు ఐదు గుంటల పొలం ఇసుక మేటలు వేసాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి గండిని పూడ్చి వెయ్యాలని కోరారు.

### గ్రామంలో రైతుల పరిస్థితి మరింత దారుణం...

**బిఆర్ఎస్ పార్టీ అమీనాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు, రామినేని పూర్ణచంద్రరావు...**

గ్రామంలో రైతులు వరద తీవ్రత వల్ల చాలా నష్టపోయారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం దారుణం. గ్రామానికి చెందిన పార్వతమ్మ సైతం ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రతిపక్ష పార్టీ ఆయన మా వద్ద గోడు వెళ్ళబోసుకుంది. తక్షణమే అధికారులు స్పందించి గండిని పూడ్చాలి.

## గ్రామ పంచాయితీ అధికారులు

# విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారుల విధులు చాలా కీలకం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో గ్రామపంచాయితీ విధులు, బాధ్యతలు, పారిశుద్ధ్యం, చెట్లు పెంపకం, గ్రామ పంచాయితీలు అభివృద్ధి, వీధి దీపాలు, జనన మరణాల రిజిస్ట్రేషన్, ప్రజారోగ్యం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులకు పిపిటి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయితీ విధులపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యాలను గ్రామాలలో క్షేత్ర స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారలదేనని అన్నారు. సర్పంచ్ ల మాదిరిగానే గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులకు అన్ని రకాల అధికారాలు కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులకు గ్రామ పంచాయితీ విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి కచ్చితంగా గ్రామాలను పరిశీలించాలని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం పంచాయితీ కార్యదర్శులతో మాట్లాడి గ్రామాల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల విధులు చాలా కీలకమైనవని సేవల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అన్ని శాఖల సిబ్బందితో తరచూ సమీక్షలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామాలలో కనీస అవసరాలైన విద్యుత్, పారిశుధ్యం, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా రక్షణ చర్యలు, పెండింగ్‌లో ఉన్న రోడ్లు, మురుగునీటి కాల్వల పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు గ్రామాల్లో పర్యటించి ఉద్యోగులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయాలని అన్నారు. ప్రత్యేక అధికారులకు గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక అధికారులు గ్రామాలను అభివృద్ధి చేయాలని అన్నారు. సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వహించాలని సీజనల్ వ్యాధులపై ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనం, దసరా, సద్దుల బతుకమ్మ పండుగలకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పంట నష్టం, వరద ప్రభావిత నష్టాలను అంచనాలు వేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డిపిఓ నారాయణ రావు, మండల ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు, ఎంపిడిఓ లు గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మా క్లిక్ మీ లుక్ నినాదం

## దేశభక్తి అంటే ఇదేనా...

## జాతీయ జెండాలకు అవమానం....



జాతీయ జెండాను గౌరవిస్తూ దేశభక్తిని చాటాల్సిన అధికారులు జాతీయ జెండాలపై నిర్లక్ష్యంగా వ్యహరించి అవమానించిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వెలుగు చూసింది. జాతీయ జెండాను గౌరవించాల్సిన అధికారులే వాటిని అవమానించేలా వ్యవహర్తిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలోని మూత్రశాల వెనకాల పడి ఉన్న జాతీయ జెండాల కుప్పలే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. గత సంవత్సరం ఇంటింటికి జెండా పండుగ కార్యక్రమంలో పంచాల్సిన జెండాలను పంచకుండా కుప్పలు తెప్పలుగా మూత్రశాల వెనకాల పడవేశారు. జాతీయ జెండాలను అవమానపరిచిన మున్సిపల్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**అజ్మీరా డాకు నాయక్ జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

## మహిళలను అవమానిస్తే

# నోరుమెదపరా?

- మహిళలకు, ఆంధ్రసెటిలర్స్‌కి క్షమాపణ చెప్పాలి
- కౌశిక్‌ను కట్టడి చేయకుంటే ప్రజాగ్రహమే
- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):** తెలంగాణ సెంటిమెంట్ ను రాజేసి అరాచకం సృష్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య చోటుచేసుకున్న వివాదమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పదేళ్లుగా ఆంధ్రా– తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి గొడవలు లేవని, ప్రశాంతంగా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న తరుణంలో ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులను ఇరుప్రాంతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో మళ్లీ వైషమ్యాలు సృష్టించే దుకు కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ అధిష్టానం పావుగా వాడుకుం టున్నదని, మహిళలను కించపర్చేలామాట్లాడు తున్నా, అరాచకాలకు పాల్పడుతు న్నా కౌశిక్ రెడ్డిపై ఆ పార్టీ అధిష్టానం లేశమాత్రపు చర్యలు కూడా తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు చీర,గాజులు పంపుతా నంటూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ మహిళలను అవ మానించినట్టేనని ఆయన పేర్కొన్నారు. కౌశిక్‌కు నోటిదూల ఎక్కువని, మహిళలను అవమానిం చడం పాడికి పరిపాటిగా మారిందని ఆయన విమర్శించారు. గతంలోనూ మాజీ గవర్నర్‌ను కూడా కించపర్చేలా మాట్లాడా రని డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. కౌశిక్ రెడ్డి అరాచకవాదిగా మారిపోయాడని, ఆయన ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరి పోతున్నా కేసీఆర్ కుటుంబం గాని, గులాబీ నాయకులు ఎందుకు కట్టడి చేయలేకపో తున్నారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డిపై సీఎం చేసిన వ్యాఖ్యకు అనర్థవంతమైన రగడ చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎందుకు మాట్లాడటం లేదని ఆయన నిలదీశారు. ముఖ్యం గా మహిళలను అవమా నపర్చేలా కౌశిక్ రెడ్డి చేస్తున్న అభ్యంతరకర వ్యాఖ్యలపై కల్వకుంట్ల కవిత ఎందుకు స్పందించడం లేదని, ఆమె మౌనం వెనుక అంతరార్థ మేమిటని డాక్టర్ కవ్వంపల్లి ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా గులాబీ నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని, అదే విధంగా కౌశిక్‌ను కట్టడి చేయకుంటే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని డాక్టర్ కవ్వంపల్లి హెచ్చరించారు.

# వ్యర్థాలతో గిరిజనుల వ్యధ

- రైస్ మిల్లుల నుండి వెలవడుతున్న వ్యర్థాలు
- వ్యర్థ రసాయనాలతో వ్యాధుల బారిన పడుతున్న బొజ్జగూడెం గ్రామస్తులు
- స్థానిక డ్రైనేజీలోకి వ్యర్థాలను వదులుతున్న పట్టించుకోని అధికారులు

**కోదాడ (అనంతగిరి), సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** రైస్ మిల్లుల నుండి వస్తున్న వ్యర్థాలతో అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామ శివారులో జాతీయ రహదారి వెంట ఉన్న రైస్ మిల్లులు నుండి వ్యర్థాలను గ్రామానికి చెందిన స్థానిక డ్రైనేజీలో వదులుతూ ఉండడంతో నీరు కలుషితమై రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లుల నుండి వస్తున్న వ్యర్థాలు భయంకరమైన దుర్గంధం వెదజల్లుతున్నాయన్నారు. ఇదే విషయమై పలుమార్లు మిల్లుల యాజమాన్యానికి చెప్పిన పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో దోమల చెరి సీజన్ ల వ్యాధులు కూడా ప్రబలుతున్నాయని గ్రామంలో ఇప్పటికే అనేకమంది తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.




## మర్డర్ కేసు ఛేదన..మత్తువదలరా-2




కొనసాగింపు సినిమాలకు, ఫ్రాంఛైజీలకు తెలుగు చిత్రసీమ బాగా అలవాటు పడిపోయింది. ఆ కోవలో రూపొందిన చిత్రమే మత్తు వదలరా2. ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు శ్రీ సింహా కథానాయకుడిగా మత్తు వదలరాతో పరిచయమై మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆ చిత్రానికి కొనసా గింపుగా అదే బృందం చేసిన ప్రయత్నమే మత్తువదలరా2. డెలివరీ ఏజెంట్స్ ఉద్యోగాలు ఊడటంతో బాబూ మోహన్ (శ్రీసింహా), యేసు (సత్య) ఎన్నో పాట్లు పడి హై ఎమర్జెన్సీ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్స్‌గా చేరతారు. కిడ్నాప్ కేసుల్ని ఛేదిం చి, నిందితుల్ని పట్టుకోవడంలో ఆరితేరిపోతారు. ఆ క్రమంలోనే చేతివాటం ప్రద ర్శిస్తూ కొద్ది మొత్తంలో డబ్బు తస్కరిస్తూ ఎవ్వరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడుతుంటారు. ఇలా కొంచెం కొంచెం సంపాదన ఎంత కాలమని, కొడితే కుంభస్థలాన్ని కొట్టాలని ఓ నిర్ణయానికొస్తారు. ఆ సందర్భంలోనే ఓ కిడ్నాప్ కేసు వస్తుంది. రూ.2 కోట్లు లావాదేవీలతో ముడిపడిన కేస్ అది. ఆ కేసును ఛేదించి, దాంతో సంబంధం ఉన్న రూ.2 కోట్లు సొంతం చేసుకుకోవాలనే వ్యూహంతో రంగంలోకి దిగుతారు. కానీ, అనూహ్యంగా కిడ్నాప్‌నకు గురైన యువతి వీళ్ల కారులోనే శవమై తేలుతుంది. వీళ్లే కిడ్నాప్ చేశారనే రుజువుతో కూడిన ఓ వీడియో కూడా బయటికొస్తుంది. మరింతకీ ఆ హత్య చేసిందెవరు? ఈ కేస్ నుంచి బాబు మోహన్, యేసు బయట పడ్డారా? లేదా? డబ్బు సంపాదించాలనే వీళ్ల కోరిక నెరవేరిందా అన్నదే చిత్ర కథ. కొనసాగింపు చిత్రం అనగానే అంతకుముందు వచ్చిన సినిమాతో పోల్చి చూడటం మొదలవుతుంది. అయితే కథ, కథనాల పరంగా మెరుపులు లేకపోవడం ఈ సినిమాకి ప్రధాన లోపం. తొలి సినిమా తరహాలోనే బాబూ మోహన్, యేసుదాసుకి డబ్బుపై ఆశ పుట్టడం, తస్కరణ కోసం ప్లాన్ చేయడం, తీరా కథ అడ్డం తిరిగి సమస్యల్లో చిక్కుకోవడం, వాటినుంచి బయట పడేందుకు పడే పాట్లు, ఆ పాట్లు పుట్టించే హాస్యం. ఇదే మత్తువదలరా2 కూడా. తొలి సినిమాలోని 'ఓరి నా...' సీరియల్ ఇందులోనూ కొనసాగుతుంది. కాకపోతే, ఈసారి రచనలో బలం లేకపోవడంతో తొలి సినిమా స్థాయిలో సహజంగా, ఆ మోతాదులో హాస్యం పండదు. డెలివరీ ఏజెంట్స్ కాస్త స్పెషల్ ఏజెంట్స్ ఎలా అయ్యారో, వాళ్ల తస్కరణ ఈసారి ఎలా సాగుతుందో చూపిస్తూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఆ సన్నివేశాలన్నీ నవ్వుల్ని పంచుతాయి. రూ.2 కోట్లతో ముడిపడిన కిడ్నాప్ వ్యవహారం నుంచే కథలో డ్రామా మొదలవుతుంది. ఊహించని విధంగా ఆ కిడ్నాప్ కేసు ప్రధాన పాత్రధారుల మెడకు చుట్టుకోవడం, దాన్నుంచి వాళ్లు బయట పడేందుకు చేసే ప్రయత్నాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు కథకి మంచి మలుపునిస్తూ ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. హత్య కేసు నుంచి ఆ ఇద్దరూ ఎలా బయట పడతారన్నది ద్వితీయార్ధంలో కీలకంగా మారుతుంది. తాము ఆ కేసులో ఎలా ఫ్రేమ్ అయ్యామో ప్రధాన పాత్రధారులు కనుక్కుంటూ, అసలు సూత్రధారులెవ్వరో కనిపెట్టే క్రమం సినిమాని ఓ ఇన్వెస్టిగేషన్ డ్రామాగా మార్చేసింది. ఆ క్రమంలో కామెడీ మోతాదు తగ్గిపోయినట్టు అనిపిస్తుంది. మొత్తంగా వన్ లైనర్స్‌తో కూడిన పంచ్‌లు, సత్య చేసే అల్లరి, ట్రెండీ డైలాగ్స్, అగ్ర తారల సినిమాలకి సంబంధించిన రెఫరెన్సులు సినిమాని సందడిగా మార్చేశాయి. ఈ తరహా చిత్రాల్లో చమత్కారాన్ని ఆస్వాదించాలి కానీ, తర్కం గురించి ఆలోచించకూ డదు. కాల భైరవ సంగీతం చిత్రానికి ప్రధాన బలం. కెమెరా, ఎడిటింగ్ విభాగాలూ చక్కటి పనితీరుని కనబరిచాయి. దర్శకుడు రితేష్ రాణా మార్క్ సంభాషణలు నవ్విస్తాయి. కథనం పరంగానే పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. నిర్మాణం ఉన్నతంగా ఉంది.

# మాస్ ప్లానింగ్‌తో దూసుకెళ్తున్న ప్రభాస్..



ప్లానింగ్ అంటే ప్రభాస్.. ప్రభాస్ అంటే ప్లానింగ్..! అలా సాగుతుందిప్పుడు ఆయన జర్నీ. అరే.. మిగిలిన హీరోలు రెండు మూడేళ్ళకు ఒక్క చేయడానికి కూడా నానా తంటాలు పడుతుంటే.. ప్రభాస్ మాత్రం ఆర్నెళ్లకు ఓ సారి వచ్చేస్తున్నారు. ఇప్పుడూ ఇదే మాస్ ప్లానింగ్‌తో ముందుకెళ్తున్నారు రెబల్ స్టార్. ఈయనొక్కడికే ఇదెలా సాధ్యమవుతుంది..? అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్.. వీళ్లందరూ ఇప్పుడు పాన్ ఇండియన్ లే చేస్తున్నారు. ప్లానింగ్ అంటే ప్రభాస్.. ప్రభాస్ అంటే ప్లానింగ్..! అలా సాగుతుందిప్పుడు ఆయన జర్నీ. అరే.. మిగిలిన హీరోలు రెండు మూడేళ్ళకు ఒక్క చేయడానికి కూడా నానా తంటాలు పడుతుంటే.. ప్రభాస్ మాత్రం ఆర్నెళ్లకు ఓ సారి వచ్చేస్తున్నారు. ఇప్పుడూ ఇదే మాస్ ప్లానింగ్‌తో ముందుకెళ్తున్నారు రెబల్ స్టార్. ఈయనొక్కడికే ఇదెలా సాధ్యమవుతుంది..? అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్.. వీళ్లందరూ ఇప్పుడు పాన్ ఇండియన్ లే చేస్తున్నారు. కానీ వీళ్ళందరి కంటే భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియన్ ప్రాజెక్ట్స్ చేస్తున్న ప్రభాస్.. ఆర్నెళ్లకో తో వస్తున్నారు. అందుకే ఆయన ప్లానింగే కారణం. ఓ పోస్ట్ ప్రొడక్షన్‌లో ఉండగానే.. స్క్రిప్ట్ సిద్ధం చేసారు హను రాఘవపూడి. ఈ చిత్ర ఫస్ట్ షెడ్యూల్ సెప్టెంబర్ 16 నుంచి తమిళనాడులోని కారైకూడిలో జరగనుందని తెలుస్తుంది. ప్రభాస్ కూడా ఈ షెడ్యూల్‌లో జాయిన్ కానున్నారు. రాజా సాబ్ 2025 మార్చ్‌లో విడుదల కానుంది. ఆలోపు హను షూట్ సగానికి పైగా పూర్తి కానుంది. ఇది పూర్తయ్యేలోపే స్పిరిట్ స్క్రిప్టు సిద్ధమవుతుంది. సందీప్ సెట్స్‌పైకి రాగానే.. హను పోస్ట్ ప్రొడక్షన్ స్టార్ట్ అవుతుంది. స్పిరిట్ తర్వాత సలార్ 2, కల్కి 2కు ఇదే సైకిల్ అప్లై అవుతుంది. ఇలా రెస్ట్‌కు పూర్తిగా రెస్ట్ ఇచ్చేసి రచ్చ రచ్చ చేస్తున్నారు ప్రభాస్.



# కరణ్ సలహాతో...

## తెలుగులోకి జాన్వీ ఎంట్రీ

శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీకి వచ్చిన జాన్వీకపూర్ వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూనే టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకున్నారు. అయితే ఈ అమ్మడు టాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం వెనక ఓ స్టార్ దర్శకనిర్మాత ఉన్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌లో ఎంతో మంది నటీనటులు వారి కెరీర్ గురించి కరణ్ జోహర్ సలహాలు తీసుకుంటూ ఉంటారని టాక్. అలానే జాన్వీకి కూడా కరణ్ ఓ సూచన చేశారట. బీటౌన్‌లో తొలి అవకాశం అందుకున్న తర్వాత జాన్వీ తమిళ, తెలుగులో ఛాన్స్‌లు వచ్చాయని దీంతో ఆమె కోలీవుడ్.. టాలీవుడ్‌లలో దేన్ని ఎంచుకోవాలో కరణ్‌ను సలహా కోరినట్లు సమాచారం. ఎన్టీఆర్ సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తే తెలుగులో మంచి ఛాన్స్‌లు వస్తాయని కరణ్ ఆమెతో చెప్పారట. దీంతో జాన్వీ వెంటనే 'దేవర'ను ఓకే చేసేశారు. కరణ్ సలహా ఈ భామకు కలిసొచ్చినట్లే ఇక్కడ స్టార్ హీరో సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు. ఎన్టీఆర్‌తో సినిమా చేస్తుండగానే మెగా హీరో రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేశారు. నానితో కూడా ఓ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తల వస్తున్నాయి. బీటౌన్‌లో జాన్వీ ఇప్పటి వరకు చిన్న హీరోల సినిమాల్లోనే నటించారు. కానీ, తెలుగులో మాత్రం తొలి సినిమానే ఎన్టీఆర్‌తో ఆడిపాడ నున్నారు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌కు పోటీ ఇవ్వలేని జాన్వీ.. ఇక్కడ మాత్రం టాప్ లిస్ట్ హీరోయిన్స్‌కు గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు కనిపి స్తున్నాయి. తాజాగా రిలీజైన 'దావు దీ..' సాంగ్‌లో ఎన్టీఆర్‌తో సమానంగా డ్యాన్స్ వేసిందని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు.

నినాదం సినిమా

## దర్శకుడు టీజే జ్ఞానవేల్ రాజా మరో ప్రయోగం

### శరవణన్ హోటల్ యజమాని రాజగోపాల్‌పై మూవీ



జై భీమ్' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపును దక్కించుకున్న దర్శకుడు టీజే జ్ఞానవేల్ రాజా తన తదుపరి ప్రాజెక్టుపై హింట్ ఇచ్చారు. ప్రముఖ హోటల్ శరవణ భవన్ యజమాని పి.రాజగోపాల్, ఆయన వద్ద పనిచేసిన జీవజ్యోతి మధ్య జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'దోశ కింగ్ పేరుతో ఇది తెరకెక్కనున్నట్టు కోలీవుడ్‌లో ప్రచారం సాగుతోంది. 'శరవణ భవన్' స్థాపించిన హోటల్స్.. తమిళనాడు రాష్ట్రంలోనే ఎంతో పేరుగాంచాయి. ఈ హోటల్స్ ద్వారా పి.రాజగోపాల్ ఎంతో ఎత్తుకు ఎదిగారు. అయితే, జీవజ్యోతిని ప్రేమించడం, ఆ కారణంగా ఏర్పడిన మనస్పర్థలతో పి.రాజగోపాల్ నిర్మించుకున్న హోటల్ సామ్రాజ్యం కుప్పకూలిపోవడం, జీవజ్యోతికి, రాజగోపాల్‌కు మధ్య ఉన్న సంబంధం, గొడవలు, ఇతర వివాదాలు, 18 యేళ్ళ న్యాయపోరాటం తర్వాత జీవజ్యోతికి లభించిన విజయం తదితర విషయాలతో ఈ చిత్రం రూపుదిద్దుకోనుంది. ఈ స్క్రిప్టును టీజే జ్ఞానవేల్ సప్తసాగరాలు దాటి ఫేం హేమంత్ రావ్ కలిసి సిద్ధం చేయనున్నారు. పాన్ ఇండియా మూవీగా తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం భాషల్లో రూపొందించనున్నారు. ఇదిలావుంటే, సూర్య హీరోగా నటించిన 'జై భీమ్' చిత్రం తర్వాత టీజే జ్ఞానవేల్ ఇపుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా 'వేట్టయన్' చిత్రాన్ని తెరకెక్కించగా వచ్చే నెల 10వ తేదీన విడుదల కానుంది.

# హాలీవుడ్ ఈవెంట్‌లో దేవర ప్రదర్శన

## అభిమానుల్లో జోష్ పెంచిన వార్త



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర'భారీ అంచనాల మధ్య 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముం దుకురానుంది. తాజాగా దీనికి సంబంధిం చిన ఓ వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. హాలీ వుడ్‌లో జరగనున్న ఓ ఈవెంట్లో 'దేవర' ను ప్రదర్శించనున్నారు. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలిస్‌లో జరగనున్న అతిపెద్ద జానర్ ఫిల్మ్ ఫెస్టివల్ 'బియాండ్ ఫెస్ట్'లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు ఈ ఈవెంట్ జరగనుంది. సెప్టెంబర్ 26 సాయంత్రం ఈజిప్టియన్ థియేటర్‌లో ఈ సినిమాను హాలీవుడ్ ప్రేక్షకులు, ప్రముఖులు దీన్ని వీక్షించనున్నారు. దీనికోసం ఎన్టీఆర్ సెప్టెంబర్ 25న అమెరికా వెళ్లనున్నారని సినీవర్గాలు తెలిపాయి. ఈ విషయం తెలిసిన అభిమానులు తెగ సంబరపడుతున్నారు. తాజాగా దీని ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఎన్టీఆర్ సినిమాపై అంచనాలు పెంచేశారు. 'దేవర' విజువల్స్ అద్భుతంగా ఉంటాయన్నారు. చివరి 40 నిమిషాల సినిమా విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలకపాత్రలో కనిపించనున్నారు. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ప్రీసేల్ బుకింగ్స్ లోనే పలు రికార్డులు సొంతం చేసుకుంది. నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ కూడా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741